# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

హైదరాబాద్ : సంపుటి : 01, సంచిక : 180, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 09 - సెప్టెంబర్ - 2024

## అమెరికాలో రాహుల్‌గాంధీకి ఆత్మీయ స్వాగతం

మూడు రోజుల పర్యటన కోసం అమెరికా చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత

డలాస్‌లో ప్రవాస భారతీయులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యుల ఘన స్వాగతం

నేడు,రేపు వాషింగ్టన్ డీసీలో రాహుల్ పర్యటన



## యూట్యూబ్ లో చూసి ఆపరేషన్ చేసిన నకిలీ వైద్యుడు.. బీహార్ లో బాలుడి మృతి

వాంతులు అవుతున్నాయని వెళితే ఆపరేషన్ చేశాడంటున్న తల్లిదండ్రులు

తమ అనుమతి కూడా తీసుకోలేదని వెల్లడి

బాబు ఆరోగ్యం విషమించగా వేరే ఆసుపత్రికి తరలించే యత్నం

మార్గమధ్యలోనే బాలుడు మృతి.. పరారీలో వైద్యుడు



## కొంప ముంచుతున్న కొల్లేరు.. జల దిగ్బంధంలో లంక గ్రామాలు

అమరావతి: భారీ వర్షాలతో వరద ఉధృతికి కొల్లేటి లంక గ్రామాలు విలవిల్లాడుతున్నాయి. గ్రామాలకు వరద పోటెత్తడంతో వీధులు జలమయమయ్యాయి. స్థానికులు ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళుతున్నారు.విజయవాడలో విలయ తాండవం చేసిన బుడమేరు.. ఇప్పుడు కొల్లేరు ప్రాంతాన్ని వణికిస్తోంది. ఒకవైపు బుడమేరు, మరోవైపు తమ్మిలేరు, మిగతా..2లో




# ముఖ్యమంత్రుల కంటిపై కునుకు కరువు!



వివరాలు 2లో..

హైదరాబాద్ : రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్య మంత్రుల కంటిపై కునుకు కరువైంది. గత ఆదివారం నుంచి ఈ ఆదివారం(8వ తేదీ) వరకు ప్రకృతి శపించిందా..? అన్నట్టుగా రెండు తెలుగు రాష్ట్రాలు కూడా.. వర్షాలు, వరదలతో అల్లాడి పోతున్నాయి. అంతో ఇంతో ప్రకృతి శాంతించిందని

## హైడ్రా రానక్కర్లేదు.. ఆ షెడ్‌ను మేమే తొలగిస్తాం



2లో

- గచ్చిబౌలిలోని రంగలాల్‌కుంట చెరువు బఫర్‌జోన్‌లో జయభేరి షెడ్
- కూల్చివేతకు 15 రోజుల సమయమిచ్చిన హైడ్రా
- మంగళవారం సాయంత్రం లోపు తామే కూల్చేస్తామన్న మురళీమోహన్
- తానెప్పుడూ ఆక్రమణలకు పాల్పడలేదని వివరణ

ఢిల్లీ: జయభేరి సంస్థకు వచ్చిన హైడ్రా నోటీసులపై సీనియర్ నటుడు మురళీమోహన్ స్పందించారు.

## ప్యాలస్ లో రిలాక్స్ అవుతూ ప్రభుత్వంపై విమర్శలా?



- బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్ అంటూ ఫైర్
- సొంత డబ్బుతో మీరు కనీసం పులిహోర ప్యాకెట్ అందించారా?
- 74 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు సాయం చేస్తున్నారని వెల్లడి
- అలాంటి నాయకుడిపై విమర్శలు ఎలా చేస్తున్నారని నిలదీత

అమరావతి : వరదల్లో చిక్కుకున్న ఆంధ్రులను ఆదుకోవడానికి ఓవైపు 74 ఏళ్ల వయసులోనూ

# వారికి గుడ్ న్యూస్.. ఆ ఇళ్లను కూల్చబోం..

కానీ.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన ప్రకటన..



- అడ్డదారిలో అనుమతులు తీసుకొచ్చి కట్టిన బిల్డింగులన్నింటిని హైడ్రా కూల్చివేస్తోంది
- సున్నం చెరువు ఎఫ్‌టియల్ పరిధిలో కట్టిన బిల్డింగులను కూల్చేస్తోంది హైడ్రా
- పదుల సంఖ్యలో నిర్మించిన షెడ్లను జేసీబీల సాయంతో తొలగిస్తున్నారు
- తమ భవనాలను కూల్చొద్దంటూ కొందరు బాధితులు అక్కడికి వచ్చి నిరసన

## ఆ మూడు బోట్లు వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కు చెందినవి: టీడీపీ




2లో

ఇటీవల కృష్ణా నదికి భారీ వరద

ప్రకాశం బ్యారేజి గేట్లను ఢీకొన్న బోట్లు

విజయవాడ వన్ టౌన్ లో కేసు నమోదు

అమరావతి: కృష్ణా నది వరదకు కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజి వద్ద గేట్లను బలంగా ఢీకొట్టిన మిగతా..2లో

# మౌనమే కేసీఆర్ భాష.. గులాబీ పార్టీకి వరమా? శాపమా?

ఆయనేం మాట్లాడతారన్న ఆసక్తి తెలంగాణ ప్రజల్లో వ్యక్తమవుతోంది

అందుకు గులాబీ బాస్ కేసీఆర్ సైతం మినహాయింపు కాదు

కేసీఆర్ తీరు తెలంగాణ ప్రజల మనోభావాల్ని తీవ్రంగా గాయపర్చినట్లుగా పలువురు భావిస్తున్నట్లు తెలుస్తోంది

పనులు చేసేందుకు వీలుగా గులాబీ సైన్యాన్ని పంపి ఉంటే మరింత మైలేజీ ఉండేదంటున్నారు

హైదరాబాద్: అదే పనిగా మాట్లాడే వారితో ఇబ్బంది. మితంగా మాట్లాడే వారితోనూ కొంత ఇబ్బంది ఉంటుంది. ఇదంతా సాదాసీదా ప్రజల వరకు ఓకే. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదేళ్లు రాష్ట్రాన్ని ఏలిన అధినాయకుడు మౌనంగా ఉండటం ఎలాంటి సంకేతాల్ని పంపుతోంది? ఎవరికేమైనా ఫర్లేదు.. తాను మాత్రం మాట్లాడే ప్రసక్తే లేదన్నట్లుగా వ్యవహరించే ధోరణి

మిగతా..2లో



ఎవరికేమైనా ఫర్లేదు.. తాను మాత్రం మాట్లాడే ప్రసక్తే లేదన్నట్లుగా వ్యవహరించే ధోరణి గులాబీ పార్టీని దెబ్బ తీయనుందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టే వేళలో అసెంబ్లీకి హాజరైన తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నేత.. అసెంబ్లీ సమావేశం తర్వాత మీడియా ముందుకు వచ్చి మాట్లాడారు.

వివరాలు 2లో..

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక కష్టాలు



2లో

ఈ 9 నెలల కాలంలోనే 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు

పార్లమెంట్ ఎన్నికల ముందు దేవుడి మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు లోగా రుణమాఫీ పూర్తి చేస్తా అంటివి

రేవంత్ రెడ్డిని చూసి ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయి

# మోడీని పెద్ద సాయమే కోరనున్న బాబు

అక్కడ ప్రతీ ఇంటికీ ప్రతీ మనిషికీ కూడా పెద్ద ఎత్తున నష్టం



2లో

ఉగ్ర తుఫాను.. వందల ప్రాణాలు బలి.. వేల కోట్ల నష్టం వానలు వరదల తరువాత ఏపీ పరిస్థితి ఏంటి ఈ నష్టం ఎంత అంటే ప్రభుత్వం ప్రాథమికంగా రూపొందించిన నివేద చూస్తే భారీగానే ఉంది. ఏపీకి దాదాపుగా ఏడు వేల కోట్ల రూపాయల దాకా నష్టం వచ్చింది అని తెలుస్తోంది.

వివిధ శాఖలను చూస్తే కనుక ఎక్కడా తక్కువ నష్టం అయితే లేదు

ఏపీకి అతి ముఖ్యమైన సీజన్ ఖరీఫ్ ని ఈ భారీ వర్షాలు దెబ్బ తీశాయి

వేల ఎకరాలలో సాధారణ పంటలను ఈ వాయుగుండం తో వచ్చిపడిన వానలు దెబ్బతీశాయి

మరి కేంద్రం ఈ మొత్తం అందించి ఆదుకుంటుంది

అమరావతి : ఏపీకి ఇటీవల వచ్చిన వాయుగుండం యమ గండంగా మారింది. ఏపీ మొత్తం వానలకు వరదలకు తల్లడిల్లిపోయింది. ఏపీకి అతి ముఖ్యమైన సీజన్ ఖరీఫ్ ని ఈ భారీ వర్షాలు దెబ్బ తీశాయి. అంతే కాదు రోడ్లు దారుణంగా నాశనం అయ్యాయి. వివిధ శాఖలను చూస్తే కనుక ఎక్కడా తక్కువ నష్టం అయితే లేదు. అన్నీ వాన నీట కొట్టుకుని పోయాయి. ఇక బెజవాడ వరదల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. మిగతా..2లో

## వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు



- పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండం
- పశ్చిమ వాయవ్య దిశగా పయనం
- రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం
- గత రాత్రి నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం
- ఇవాళ భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ

అమరావతి : పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంపై ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మిగతా..2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక కష్టాలు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఈ 9 నెలల కాలంలోనే 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డిని చూసి ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలనలో ఈ రోజు వరకు 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. లిస్ట్ అడిగితే గంటలో పంపించాను.. అయినా ఆదుకోలేదు.. స్పందించలేదు. నీ పాలన ఎలా ఉందంటే ఎన్నికల ముందు ఒక మాట, కుర్చీ ఎక్కిన తర్వాత ఒక మాట, బడ్జెట్‌లో ఒక మాట, పార్లమెంట్ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ఒక మాట.. పూటకో మాట మాట్లాడుతున్నావ్. పొద్దు తిరుగుడు పువ్వు కంటే వేగంగా మారుతున్నవ్. ఊసరవెల్లులు కూడా నిన్ను చూసి సిగ్గుపడుతున్నాయి. ఎన్నికల ముందు ఏం చెప్పవ్.. అప్పులు తెచ్చుకోండి డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నావ్.. కుటుంబానికి ఒక్కరికే చేస్తా అని చెప్పలేదు కదా..? అని హరీశ్‌రావు నిలదీశారు. ఎన్నికలు అయిపోయాక మాట్లాడుతూ.. ఒక సంవత్సరం కడుపు కట్టుకుంటే రూ. 49 వేల కోట్ల రుణాలు మాఫీ చేసేస్తా అన్నవ్. మరి ఎందుకు కోతలు పెడుతున్నావ్.. కేబినెట్ మీటింగ్ అయ్యాక నీవే ప్రెస్ మీట్ పెట్టి రూ. 31వేల కోట్లు 41 లక్షల మంది రైతులకు మాఫీ చేస్తా అన్నవ్. బడ్జెట్‌లో చూస్తే రూ. 26 లక్షల కోట్లు పెట్టావ్.. చేసిందేమో కేవలం రూ. 17 వేల కోట్లు మాత్రమే. పార్లమెంట్ ఎన్నికల ముందు దేవుడి మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు లోగా రుణమాఫీ పూర్తి చేస్తా అంటివి. ఇవాళ రేషన్ కార్డు నిబంధన పెట్టి.. తల్లికి, పిల్లల మధ్య గొడవ పెడితివి. కుటుంబ బందాల మధ్య చిచ్చు పెట్టినవ్. నీ దరిద్రపు గొట్టు రాజకీయం వల్ల మీ పాలనలో కుటుంబ బంధాలన్నీ కూడా చెడిపోతున్నాయి. కేసీఆర్ పాలనలో తల్లులను పిల్లలు సరిగా చూడడం లేదని 200 ఉన్న పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి కుటుంబ బంధాలను బలోపేతం చేశారు. కానీ నీవు కోతలు పెట్టడానికి రుణమాఫీ డబ్బు తగ్గించడానికి కుటుంబాల మధ్య చిచ్చు పెట్టన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

మరింత బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోందని, రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఒడిశాలోని పూరీ, పశ్చిమ బెంగాల్ లోని దిఘా మధ్య ఇది తీరం దాటొచ్చని ఐఎండీ అంచనా వేసింది. కాగా, వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని... నేడు అల్లూరి సీతారామరాజు, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వివరించింది. విశాఖ, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఇప్పుడు భారీ వర్ష సూచనతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

## అమెరికాలో రాహుల్‌గాంధీకి ఆత్మీయ స్వాగతం

ఢిల్లీ: మూడు రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలోని డల్లాస్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం లభించింది. అక్కడ ఆయనకు భారతీయ ప్రవాసులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐవోసీ) సభ్యులు ఆయనకు ప్రేమపూర్వక స్వాగతం పలికారు. ఈ ఫొటోలను షేర్ చేసిన రాహుల్.. డల్లాస్‌లో తనకు ఆత్మీయ స్వాగతం లభించినందుకు సంతోషిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే అర్థవంతమైన చర్చలు, అంతర్ దృష్టితో కూడిన సంభాషణల్లో పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్‌గాంధీ అమెరికాలో పర్యటించడం ఇదే తొలిసారి. నేడు డల్లాస్‌లో ఉండనున్న రాహుల్ (సోమవారం), (మంగళవారం) వాషింగ్టన్ డీసీలో పర్యటిస్తారు. అంతకుముందు రాహుల్ పర్యటనపై ఐవోసీ చీఫ్ శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. ఎన్ఆర్ఐలు, సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, మీడియా, రాజకీయ నాయకులతో సహా భారతీయ ప్రవాసులు రాహుల్‌కు స్వాగతం పలికేందుకు ఆసక్తిగా ఉన్నారని, చర్చల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

## యూట్యూబ్ లో చూసి ఆపరేషన్ చేసిన నకిలీ వైద్యుడు.. బీహార్ లో బాలుడి మృతి

ఢిల్లీ : బీహార్ లో నకిలీ వైద్యుడు ఒకరు యూట్యూబ్ లో చూసి ఆపరేషన్ చేశాడు.. పద్నాలుగేళ్ల బాలుడిపై ఆయన చేసిన ప్రయోగం వికటించింది. బాలుడి ఆరోగ్యం విషమించడంతో అంబులెన్స్ లో వేరే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశాడు. మార్గమధ్యలోనే బాలుడు చనిపోవడంతో నకిలీ వైద్యుడు పారిపోగా.. మృతదేహంతో తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. బీహార్ లోని సారణ్ జిల్లాలో చోటుచేసుకుందీ దారుణం.. జిల్లా కేంద్రానికి చెందిన 15 ఏళ్ల బాలుడు కృష్ణ కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. పదే పదే వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు కుమార్ ను గణపతి హాస్పిటల్ కు తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చేర్పించిన కాసేపటికే కుమార్ వాంతులు తగ్గిపోయాయి. అయితే, అక్కడి వైద్యుడు అజిత్ కుమార్ పురి మాత్రం ఆపరేషన్ చేయాలని చెప్పాడు. వాంతులు తగ్గిపోయాయి కదా అని అడిగినందుకు తమపై కేకలు వేశాడని, డాక్టర్ నేనా, మీరా అని ఆగ్రహం వ్యక్తం చేశాడని కృష్ణ కుమార్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. ఆపై తమ అనుమతి తీసుకోకుండానే యూట్యూబ్ లో చూస్తూ ఆపరేషన్ మొదలు పెట్టాడని వివరించారు. ఆ తర్వాత కృష్ణ కుమార్ పరిస్థితి విషమంగా మారడంతో అంబులెన్స్ లో పాట్నాలోని పెద్దాసుపత్రికి తరలించే ప్రయత్నం చేశాడన్నారు. కొంతదూరం వెళ్లాక కృష్ణకుమార్ చనిపోవడంతో అంబులెన్స్ ను వెనక్కి తిప్పారని చెప్పారు. తిరిగి ఆసుపత్రి వద్దకు తీసుకొచ్చి మృతదేహాన్ని మెట్లపై వదిలేసి డాక్టర్ అజిత్ కుమార్ పురి పారిపోయాడన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహానికి గురైన బాధితుడి తల్లిదండ్రులు, వారి బంధువులతో కలిసి ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరిగేంత వరకూ మృతదేహానికి అంత్యక్రియలు చేయబోమని తేల్చిచెప్పారు. కాగా, బాధితుల ఫిర్యాదు మేరకు డాక్టర్ అజిత్ కుమార్ పురిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్ష పడేలా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## కొంప ముంచుతున్న కొల్లేరు.. జల దిగ్బంధంలో లంక గ్రామాలు

మొదటి పేజి తరువాయి

ఇంకోవైపు రామిలేరు%ౌ%ఇలా అన్ని వాగుల నుంచి వచ్చిన వరద కొల్లేరును చుట్టుముట్టింది. దీంతో కొల్లేరు జల దిగ్బంధంలో చిక్కుకుంది. వరద ఉధృతికి కొల్లేరు గ్రామాలకు వెళ్లే రహదారులు నీట మునగడంతో%ౌ% రాకపోకలు బంద్ అయ్యాయి. ఏలూరు %-% కైకలూరు మెయిన్ రోడ్డును అధికారులు పూర్తిగా మూసివేశారు. భారీ వాహనాలను మాదేపల్లి , కైకలూరు దగ్గర నిలిపివేశారు. చిన ఎడ్లగాడి దగ్గర వరద ఉధృతి తీవ్రంగా ఉంది. ఇక పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు దగ్గర ఉప్పుటేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కొల్లేరు నుంచి ఉప్పుటేరులోకి భారీగా వరద వస్తుండడంతో%ౌ%ఆకివీడు, చినకాపవరం, దుంపగడప, సిద్ధాపురం, చినిమిల్లిపాడు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. 140 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.పెదపాడు మండలంలో పలు గ్రామాలకు రామిలేరు వరద ఉధృతంగా వస్తోంది. గోగుంట, రాళ్లపల్లి వారిపాలెం గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆయా గ్రామాల్లో నడుం లోతు నీటిలో వరద నీరు ప్రవహిస్తోంది. కొల్లేరు, ఉప్పుటేరులో పూడికలు తీయడంలో గత సర్కార్ నిర్లక్ష్యం వహించడంతోనే ఇవాళ ఈ పరిస్థితి వచ్చిందన్నారు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. వరద బాధితులకు సాయం అందిస్తున్నామన్నారు.ఆక్రమణలు తొలగిస్తే.. కొల్లేరు వరద నుంచి తమకు విముక్తి కలుగుతుందంటున్నారు లంక గ్రామాల వాసులు. మరోవైపు గుడివాక లంకలో గంగమ్మ తల్లికి మత్స్యకార మహిళలు పూజలు చేశారు. కొల్లేరు ఉధృతి తగ్గించి తమను కాపాడాలని మొక్కుకున్నారు. తమకు సహాయం అందించాలని ప్రభుత్వానికి కొల్లేరు వరద బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక ఉప్పుటేరు గట్లు బలహీనంగా ఉన్న చోట వరద నీరు రాకుండా ఇసుక బస్తాలు వేస్తున్నారు.

## ప్యాలస్ లో రిలాక్స్ అవుతూ ప్రభుత్వంపై విమర్శలా?

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు కష్టపడుతుండగా.. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి మాత్రం తన ప్యాలస్ లో సేద తీరుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. సహాయక కార్యక్రమాల్లో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న నాయకుడిపై విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని నిలదీశారు. బురద రాజకీయానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ గా మారారని లోకేశ్ విమర్శించారు. ఇలాంటి రాజకీ యాలు చేస్తూ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలని డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా అందుకునే హుందాతనం మీకుందా జగన్ అని సూటిగా ప్రశ్నించారు. పాస్ పోర్ట్ సమస్య లేకుంటే జగన్ ఎప్పుడో లండన్ ఎగిరిపోయే వారని అన్నారు. విపత్తులతో ఇబ్బందిపడుతున్న జనాలకు ఏనాడైనా సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ పంచిన చరిత్ర ఉందా అని జగన్ ను లోకేశ్ నిలదీశారు. జగన్ సెల్ఫ్ చెక్స్ కథ అందరికీ తెలిసిందేనన్నారు. అప్పట్లో బుడమేరు ఆధునికీకరణకు చంద్రబాబు రూ.464 కోట్లు కేటాయించారని, పనులు కూడా ప్రారంభించారని లోకేశ్ గుర్తుచేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ఆ పనులను నిలిపివేశారని, ప్రస్తుత వరదలకు కారణమయ్యారని మండిపడ్డారు. ఆధునికీకరణ, మరమ్మతు పనులను జగన్ ఆపేయగా.. ఆయన పార్టీ నేతలు దాదాపు 600 ఎకరాల భూమిని కబ్జా చేశారని చెప్పారు. బుడ మేరుకు 2022 లోనే గండి పడినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వహణ గాలికి వదిలేశారని ఆరోపించారు. విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ఆపేశారని చెప్పారు. బుడమేరు పొంగడానికి కారణం జగనేనని, ఇది జగన్ మేడ్ డిజాస్టర్ అని ఆరోపించారు. జగన్ పాలనా వైఫల్యాలు నేడు జనాలను కష్టాల్లోకి నెట్టాయని వివరించారు. సమస్యలన్నీ అధిగమిస్తామని, వరద బాధితులు అందరికీ సాయం అందించే వరకూ టీడీపీ ప్రభుత్వ యంత్రాంగం విశ్రమించబోదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

# మోడీని పెద్ద సాయమే కోరనున్న బాబు

మొదటి పేజి తరువాయి



అక్కడ ప్రతీ ఇంటికీ ప్రతీ మనిషికీ కూడా పెద్ద ఎత్తున నష్టం జరిగింది. మొత్తం మీద ఏపీలో ప్రళయాన్ని తలపించేలా వచ్చి పడిన భారీ వానలు అతి పెద్ద దెబ్బ కొట్టాయని చెపాల్సి ఉంటుంది. ఉగ్ర తుఫాను.. వందల ప్రాణాలు బలి.. వేల కోట్ల నష్టం వానలు వరదల తరువాత ఏపీ పరిస్థితి ఏంటి ఈ నష్టం ఎంత అంటే ప్రభుత్వం ప్రాథమికంగా రూపొందించిన నివేద చూస్తే భారీగానే ఉంది. ఏపీకి దాదాపుగా ఏడు వేల కోట్ల రూపాయల దాకా నష్టం వచ్చింది అని తెలుస్తోంది. ఈ ప్రకృతి విపత్తు ఏపీని సర్వ నాశనం చేయడమే కాకుండా ఏకంగా 6, 800 కోట్ల రూపాయల దాకా ఆర్థిక నష్టం కలిగించింది అని ప్రాథమిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో ప్రాణ నష్టం కూడా పెద్ద ఎత్తున జరిగింది. ఏకంగా 32 మంది మరణించినట్లు ప్రభుత్వ వర్గాల వివరాలు తెలియచేస్తున్నారు. ఇక సాధారణ ప్రజానీకం అయితే ఇళ్ళను పూర్తిగా పోగొట్టుకున్నారు. పంటల నష్టం చూస్తే కడుపు చెరువు అవుతుంది. మొత్తం ఏపీలో లక్షా 69 వేల ఎకరాలలో సాధారణ పంటలను ఈ వాయుగుండం తో వచ్చిపడిన వానలు దెబ్బతీశాయి. అదే విధంగా మరో 18 వేల ఎకరాలలో ఉద్యాన వన పంటలకూ నష్టం ఏర్పడింది. ఈ మొత్తంలో రెండు లక్షల 34 వేలకు పైగా రైతులు చేతికి అందాల్సిన పంటను కోల్పోయి దెబ్బ తిన్నారు. అదే విధంగా చూస్తే ఒక్కో శాఖలో వేల కోట్ల నష్టం సంభవించింది. రోడ్లు భవనాల శాఖకు 2,164.5 కఓట్ల రూపాయలు, జలవనరుల శాఖకు సంబంధించి రూ.1,568.6 కోట్లు, మున్సిపల్ శాఖకు రూ.1,160 కోట్లు, రెవెన్యూ శాఖకు రూ.750 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.301 కోట్లు, పంచాయతీరోడ్లకు రూ.167.5 కోట్లు, మత్స్య శాఖకు రూ.157.86 కోట్లు, గ్రామీణ నీటి సరఫరాకు 75.5 కోట్లు, ఉద్యానవన శాఖకు రూ.39.9 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.11.5 కోట్లు, అగ్నిమాపకశాఖలో రెండు వేల కోట్ల రూపాయల మేర నష్టం జరిగినట్లు ప్రభుత్వం రూపొనించిన ప్రాథమిక నివేదిక వెల్లడిస్తోంది. దీనినే కేంద్ర ప్రభుత్వానికి పంపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అంటే ఏడు వేల కోట్ల రూపాయల దాకా భారీ నష్టం ఏపీకి జరిగింది. మరి కేంద్రం ఈ మొత్తం అందించి ఆదుకుంటుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

# ముఖ్యమంత్రుల కంటిపై కునుకు కరువు!

మొదటి పేజి తరువాయి





భావించిన సమ యంలో అకస్మాత్తుగా మరోసారి అటు తెలంగాణలోనూ.. ఇటుఏపీలోనూ కూడా.. వర్షాలు కురుస్తున్నాయి. అది కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లోనే పడుతుండడం గమనార్హం. దీంతో ముఖ్యమంత్రులు.. మరోసారి కంటిపై కునుకు లేకుండా పనిచేస్తున్నారు. విజయవాడలో కుండపోత.. విజయవాడలో ఇప్పటికే వరదలతో పలు శివారు కాలనీలు నీట మునిగాయి. దీంతో లక్షల మంది జలది గ్బంధం అయ్యారు. గత ఆదివారం కుండపోత వర్షంతో ఎదురైన బుడమేరు వరద తీవ్రత వారం రోజుల పాటు.. ఇక్కడ ప్రజలకు నానా తిప్పలు చూపించింది. ఇక, శనివారం బుడమేర గండ్లకు పూడ్చి వేతలు చేపట్టారు. దీంతో ఒకింత ఊపిరి పీల్చుకోవచ్చని అనుకున్నా.. ఆ వెంటనే భారీ వర్షాలు కుమ్మేస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం నుంచి కురుస్తున్న వర్షాలతో మళ్లీ వరద ముంపు పెరిగిపోయింది. దీంతో సీఎం చంద్రబాబు విజయవాడలో శనివారం రాత్రి ప్రెస్ మీట్ పెట్టారు. అనంతరం.. మరోసారి వరద పెరుగు తోందన్న సమాచరంతో అక్కడకు వెళ్లే ప్రయత్నం చేశారు. కానీ, అధికారులు వద్దనడంతో ఆగిపోయి.. అక్కడికక్కడే మరోసారి డ్రోన్ విజువల్స్‌ను పరిశీలించారు. ఖమ్మంలో మరింత దారుణం.. తెలంగాణలోని ఖమ్మంలో మరోసారి దారుణం చోటు చేసుకుంది.. వరదలు తగ్గి.. ప్రజలు అంతో ఇంతో ఊపరి పీల్చుకుంటున్న సమయంలో మరోసారి ఆకస్మిక వర్షాలు.. ముంచెత్తాయి. శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో మళ్లీ వరద ప్రభావం పెరిగిపోయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచే ఇక్కడి సమస్యను సమీక్షించారు. ఆ వెంటనే డిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లాకే చెందిన భట్టి విక్రమార్కను రంగంలోకి దింపారు. భట్టి సహా మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ నుంచి హుటాహుటిన ఖమ్మానికి పయనమ య్యారు. మున్నేరు వాగు మరోసారి పొంగే ప్రమాదం ఉందని భావించిన మంత్రులు అధికారులను సైతం నిద్ర లేపారు. మొత్తంగా.. అటుఏపీ, ఇటు తెలంగాణలో ముఖ్యమంత్రులకు గత వారం రోజులుగా నిద్రలే కపోవడం గమనార్హం.

## హైడ్రా రానక్కర్లేదు.. ఆ షెడ్‌ను మేమే తొలగిస్తాం

మొదటి పేజి తరువాయి



హైడ్రా నోటీసులు నిజమేనని తెలిపారు. జయభేరి ఎక్కడా, ఎప్పుడూ ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతోనే హైడ్రా అధికారులు తమ సైట్‌కు వచ్చి పరిశీలించారని తెలిపారు. తమ రేకుల షెడ్డు బఫర్ జోన్‌లో మూడు అడుగుల మేర ముందుకు వచ్చినట్టు గుర్తించారని పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని రంగలాల్‌కుంట చెరువు బఫర్ జోన్‌లోకి ఈ షెడ్ వస్తుందని చెప్పారు. ఆ షెడ్‌ను తామే తొలగించేస్తామని, హైడ్రా రానక్కర్లేదని వివరణ ఇచ్చారు. నిజానికి ఈ షెడ్ తొలగించేందుకు జయభేరికి హైడ్రా 15 రోజుల సమయం ఇచ్చింది. లేదంటే తామే తొలగిస్తామని హెచ్చరించింది. దీంతో స్పందించిన మురళీమోహన్ ఈ వ్యాఖ్యలు చేశారు. హైడ్రా రానక్కర్లేదని మంగళవారం సాయంత్రం లోపు తాత్కాలిక షెడ్‌ను తొలగిస్తామన్నారు. తాను 33 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నానని, ఏనాడూ అక్రమాలకు పాల్పడలేదని చెప్పారు.

## వారికి గుడ్ న్యూస్.. ఆ ఇళ్లను కూల్చబోం..

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలు, చెరువులు, ఎఫ్‌టియల్ పరిధిలో కట్టిన బిల్డింగులపై హైడ్రా చర్యలు తీసుకుంటోంది.. అటు బౌరంపేట.. ఇటు బోరబండ.. కబ్జాలు, అక్రమ కట్టడాలు.. అడ్డదారిలో అనుమతులు తీసుకొచ్చి కట్టిన బిల్డింగులన్నింటిని హైడ్రా కూల్చివేస్తోంది.. ఆదివారం ఉదయం నుంచి బోరబండ సున్నం చెరువు దగ్గర కూల్చివేతలు జరుగుతున్నాయి. తమ భవనాలను కూల్చొద్దంటూ కొందరు బాధితులు అక్కడికి వచ్చి నిరసన తెలిపారు. దీంతో అక్కడి నుంచి వారిని పోలీసులు తరలించారు. కాని అక్కడ ఉన్న చిన్న గుడిసెలు, షటర్లు కూడా హైడ్రా కూలగొట్టడంతో అక్కడ నివసించే వారు ఒక్కసారిగా వచ్చి పెట్రోల్ పోసుకుని నిరసన తెలిపారు. బోరబండ సున్నం చెరువు ఎఫ్‌టియల్ పరిధిలో కట్టిన బిల్డింగులను కూల్చేస్తోంది హైడ్రా. సున్నం చెరువు విస్తీర్ణం 26 ఎకరాలు అందులో.. దాదాపు ఐదు ఎకరాల్లో కబ్జా జరిగిన బిల్డింగ్స్‌తోపాటు.. షెడ్లు, బౌండరీ గోడలు కూల్చేస్తున్నారు. పదుల సంఖ్యలో నిర్మించిన షేడ్లను జేసీబీల సాయంతో తొలగిస్తున్నారు. అయితే కొందరు యజమానులు హైడ్రా కూల్చివేత ప్రదేశాలకు చేరుకుని తమ బిల్డింగులు కూల్చవద్దని వేడుకున్నారు. తమ దగ్గర అన్నిరకాల డాక్యుమెంట్లు ఉన్నాయంటూ.. ఎఫ్‌టియల్ పరిధిలో ఉన్నా.. రీసర్వే కోసం హైకోర్టులో కేసు నడుస్తోందని.. ఈలోపే కూల్చేయడం దారుణమంటూ పేర్కొంటున్నారు. తమకు చెప్పకుండా కూల్చేస్తున్నారంటూ.. పెట్రోల్ పోసుకొని ఐదుగురు ఆత్మహత్యాయత్నం చేశారు. అధికారులు వారిని అడ్డుకున్నారు. ఇదిలాఉంటే.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని కత్వా చెరువులో అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నారు హైడ్రా అధికారులు. ఎఫ్‌టియల్ , బఫర్ జోన్లలో భారీగా విల్లాల నిర్మాణం చేపట్టారు. లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌కు చెందిన విల్లాలపై హైడ్రా పంజా విసిరింది. సర్వేనెంబర్ 170/3,4,5లో 140 ఎకరాల్లో కత్వా చెరువు ఉంది. ఇక్కడ 23 విల్లాలను కూల్చేస్తున్నారు. మూడు విల్లాలు బఫర్ జోన్లో ఉండగా.. మిగిలినవి బఫర్ జోన్లో ఉన్నట్లు గుర్తించారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన..

హైడ్రా కూల్చివేతలపై ఆందోళనలు, నిరసనల మధ్య హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. ప్రజలు నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోమని ప్రకటించారు. ఎఫ్‌టియల్ , బఫర్‌జోన్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని.. కొత్త నిర్మాణాలు మాత్రమే కూలుస్తున్నామంటూ రంగనాథ్ ప్రకటించారు. ఇప్పటికే నిర్మించి నివాసముంటున్న ఇళ్లను కూల్చివేయమంటూ తెలిపారు. ఎఫ్‌టియల్ , బఫర్‌జోన్‌లో స్థలాలు, ఇళ్లు కొనుగోలు చేయొద్దంటూ ప్రజలకు సూచించారు.

## ఆ మూడు బోట్లు వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కు చెందినవి: టీడీపీ

మొదటి పేజి తరువాయి

బోట్లు నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. ఈ బోట్లు ఒకే రంగును కలిగి ఉండడం, ఒకే సమయంలో గేట్లను ఢీకొట్టడంపై అనుమానాలు ఉన్నాయంటూ సీఎం చంద్రబాబు సహా టీడీపీ నేతలందరూ మొదటి నుంచీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు మేరకు దీనిపై విజయవాడ వన్ టౌన్ పీఎస్ లో కేసు కూడా నమోదైంది. ఈ బోట్లు ఎవరివి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు షురూ చేశారు. ఈ నేపథ్యంలో, టీడీపీ తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర అంశాలు వెల్లడించింది. ప్రకాశం బ్యారేజిని కూల్చి విజయవాడను జలసమాధి చేయడానికి జగన్ రెడ్డి పన్నిన భారీ కుట్ర బట్టబయలైందని పేర్కొంది. ఆ బోట్లు... జగన్ నమ్మినబంటు, వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కి చెందినవని వెల్లడించింది. మూడు బోట్లను ఒకదానికి ఒకటి కట్టేసి, మూడింటిని కలిపి ఒకేసారి ప్రకాశం బ్యారేజి మీదకు వదిలారని ఆరోపించింది. సరిగ్గా... బ్యారేజికి 12 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్న సమయంలోనే ఇలా చేసి బ్యారేజిని కూల్చేయాలని జగన్ క్రిమినల్ ప్లాన్ వేశాడని టీడీపీ తన ట్వీట్ లో వివరించింది. అదృష్టవశాత్తు బ్యారేజికి ఎక్కువ నష్టం జరగలేదని పేర్కొంది. అయితే, పోలీసులు విచారణ మొదలుపెట్టడంతో వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ పారిపోయాడని వెల్లడించింది. దీనిపై విచారణ కొనసాగుతోందని స్పష్టం చేసింది.

## మౌనమే కేసీఆర్ భాష.. గులాబీ పార్టీకి వరమా? శాపమా?

మొదటి పేజి తరువాయి



గులాబీ పార్టీని దెబ్బ తీయనుందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టే వేళలో అసెంబ్లీకి హాజరైన తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నేత.. అసెంబ్లీ సమావేశం తర్వాత మీడియా ముందుకు వచ్చి మాట్లాడారు. ఆ సందర్భంగా ఆయన కొన్ని వ్యాఖ్యలు చేశారు. కట్ చేస్తే.. ఇప్పటివరకు మళ్లీ మాట్లాడింది లేదు. ఆ మాటకు వస్తే.. ప్రజల ముందుకు కానీ.. మీడియా ముందుకు కానీ వచ్చింది లేదు. ఇదిలా ఉంటే.. గడిచిన కొన్ని నెలలుగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి. కానీ.. వేటి మీదా కేసీఆర్ స్పందించింది లేదు. ఆయనేం మాట్లాడతారన్న ఆసక్తి తెలంగాణ ప్రజల్లో వ్యక్తమవుతోంది.అయితే.. ప్రతి దానికి ఒక పరిమితి ఉంటుందన్న విషయాన్ని మర్చిపోకూడదు. అందుకు గులాబీ బాస్ కేసీఆర్ సైతం మినహాయింపు కాదు. ఆయన మౌనంగా ఉండటం వ్యూహంలో భాగం కావొచ్చు. కానీ.. అవసరమైనప్పుడు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు.. ప్రభుత్వం ఏదైనా అంశాల్లో ఫెయిల్ అయినప్పుడు బయటకు వచ్చి.. ప్రభుత్వాలకు చురుకు తగిలేలా మాట్లాడాల్సిన బాధ్యత గులాబీ బాస్ మీద ఉంటుంది. కానీ.. అవేమీ పట్టించుకోకుండా తాను.. తన ఫామ్ హౌస్ కే పరిమితం కావటాన్ని పలువురు తప్పు పడుతున్నారు. వేల కోట్ల నష్టం గతాన్ని పక్కాన పెడితే.. గడిచిన వారం.. పది రోజులుగా ఖమ్మం.. నల్గొండ జిల్లాల్లో చోటు చేసుకున్న భారీ వర్షాలు, ఆ సందర్భంగా విరుచుకుపడిన వరదల కారణంగా లక్షలాది ప్రజల బతుకులు ఆగమాగం అయ్యాయి. మొదటి రెండు రోజులు సహాయక చర్యల విషయంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్న వాదనను గులాబీ దండు తెర మీదకు తీసుకొచ్చింది. ఒకవేళ.. అదే నిజమని అనుకుంటే.. అలాంటప్పుడు గులాబీ బాస్ తెర మీదకు వచ్చి.. సహాయక చర్యల కోసం తపిస్తున్న ప్రజలను కేసీఆర్ పరామర్శించటం లాంటివి చేసి ఉంటే ఎలా ఉండేది? అన్నది ఇప్పుడు చర్చగా మారింది. ఓవైపు కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమైతే.. మరోవైపు ఆయన కుమారుడు కమ్ మాజీ మంత్రి కేటీఆర్ అమెరికాలో ఉండిపోవటం.. వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయంపై క్లారిటీ వచ్చిన తర్వాతైనా.. ప్రజల కోసం తన టూర్ ను క్యాన్సిల్ చేసుకొని వచ్చేసి ఉంటే బాగుండేది. కానీ..అలాంటిదేమీ చేయకుండా తన టీంతో అదే పనిగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టటం వల్ల ప్రయోజనం ఉండదన్న విషయాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది అంటున్నారు. అవేమీ పట్టనట్లుగా వ్యవహరించే కేసీఆర్ తీరు తెలంగాణ ప్రజల మనోభావాల్ని తీవ్రంగా గాయపర్చినట్లుగా పలువురు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు.. వారికి ఎలాంటి సాయం అందించాలన్న దానిపై స్పష్టత ఉండాలే తప్పించి.. ఎక్కడో దూరాన ఉండిపోయి.. అక్కడి నుంచి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేయటం ద్వారా కొంత బజ్ క్రియేట్ చేయటం బాగుంది. అదే సమయంలో గ్రౌండ్ లోనూ అంతేలా పనులు చేసేందుకు వీలుగా గులాబీ సైన్యాన్ని పంపి ఉంటే మరింత మైలేజీ ఉండేదంటున్నారు. అందుకు భిన్నంగా ఉండటం కచ్చితంగా డ్యామేజే అన్న మాట బలంగా వినిపిస్తోంది.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న టిడిపి నాయకులు





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరులోఈ నెల 12వ తేదీ అంగరంగ వైభవంగా జరుగు గణేష్ నిమజ్జన కార్యక్రమానికి పట్టణంలోని పాత చెరువు ప్రాంతాన్ని పరిశీలించి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండేలా, ముఖ్యంగా దారులకు ఆటంకంగా ఉన్న చిల్ల చెట్లను తొలగించి నిమజ్జనం రోజు వచ్చు వాహనాలకు సౌకర్యంగా దారులను ఏర్పాటు చేయాలని స్థానిక పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులకు పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, ఈవో బ్రహ్మానందరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకట రాజేష్ లు సూచించడం జరిగింది. వారి సూచనలతో టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ జి రత్న కుమారు లు ఆదివారం చెరువు ప్రాంతాన్ని జెసిబిల సహాయంతో చిల్ల చెట్లను తొలగించి దారులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలపర్తి రమణయ్య, అబ్బా రెడ్డి రాజా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బొల్లా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని బోడవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది దేవుడికి ప్రథమ పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. స్వామి చల్లని దీవెనలతో సకాల వర్షాలతో పాడిపంటలతో రైతాంగం, వ్యాపారరంగం అన్ని వ్యవస్థలు అభివృద్ధి చెంది ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, ఉప సర్పంచ్ గొల్ల వెంకటేశ్వర్లు, దొడ్డ కోటిలింగం, దండి బోయిన మల్లికార్జున యాదవ్, రమణయ్య పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దర్వాజ గల్లి గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకుపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలోని దర్వాజ గల్లి లో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీటీసీ సభ్యులు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని చల్లని దీవెనలతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతాంగం సుఖ సంతోషాలతో జీవించాలని, అలాగే వ్యాపారరంగం బాగా అభివృద్ధి చెందాలని స్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహ కమిటీ సభ్యులు ఆకు పాటి ని ఘనంగా సన్మానించారు.

# దామచర్ల జనార్ధన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పందిటి హరీష్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు,టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు పందిటి హరీష్. దామచర్లను సన్మానించిన వారిలో సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, ఎం దొరబాబు, పానుగంటి చలపతి తదితరులు ఉన్నారు.

# వరద బాధితులకు లక్ష విరాళం



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) :విజయవాడలో వరదల కారణంగా నష్టపోయిన వారికి సాయమందించేందుకు మున్సిపల్ కాంట్రాక్టర్లు ముందుకొచ్చారు. మొత్తం లక్ష రూపాయల విరాళాన్ని, చెక్కు రూపంలో కందుకూరు ఎమ్మెల్యే శ్రీ ఇంటూరి నాగేశ్వరరావుకి ఈరోజు అందించారు.నల్లూరి సుబ్బారావు, రావూరి రామకోటయ్య, గద్దం మాలకొండయ్య, వడ్డివల్లి వెంకట్రావు, రావి వెంకటేశ్వర్లు, దారం మాల్యాద్రి, పెట్లూరి సుబ్బారావు, గొంది నరసింగరావు, పొడపాటి నాగేశ్వరరావులు 10 వేలు రూపాయలు చొప్పున విరాళం ఇచ్చారు. కంద్రా నరసయ్య, రావి శ్రీనులు 5 వేలు చొప్పున సాయం అందించారు. వీరందరిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు 50వేలు విరాళం

### డాక్టర్స్ దంపతులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణానికి చెందిన ప్రణవి చిన్నపిల్లలు మరియు కంటి హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ కే.నవీన్ కుమార్, డాక్టర్ ఎన్. ప్రశాంతి లు 50 వేల రూపాయల విరాళాన్ని కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావుకి చెక్కు రూపంలో ఈరోజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్స్ దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. పేదలకు వైద్య చికిత్స అందించడంలో ఉదారంగా వ్యవహరించాలని వారికి సూచించారు.

# మిత్రుడి కుటుంబానికి ఆపన్న హస్తం



తనకల్లు, (శుభోదయం న్యూస్) : తనకల్లు మండలం బత్తిని వారి పల్లికి చెందిన ఎస్. మనోహర్ అనారోగ్యంతో చనిపోయిన విషయం విధితమే. ఆ విషయం తెలుసుకొని ఆ మిత్రుడు కుటుంబానికి తనకల్లు ఎస్ జి జి ఎన్ ఆర్. గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో 1991 -93 ఇంటర్మీడియట్ బ్యాచ్ కు చెందిన మిత్రులందరు కలసి ఆ కుటుంబానికి అందరి సహకారంతో అమౌంట్. 1, 44,000 అంద చేశారు. పెద్ద మనసుతో ఇంత సహాయం చేసిన మిత్రులందరికీ వారి కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాడ వాడలా గణనాథుని విగ్రహాలు



తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండల కేంద్రంలో వివిధ రకాల గణేశుని విగ్రహాలను వాడవాడలా నిలబెట్టారు.బూడిద గడ్డ వీధి, ఇందిరా నగర్ , హరిజనవాడ, మెయిన్ బజార్, బ్యాంకు వీధి మొదలైన వీధులలో గణేశుని విగ్రహాలను నిలబెట్టారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రసాదాలు పంచిపెట్టారు. కాగా గోపి రెడ్డి గారి పల్లెలో మహేష్ మరియు శివప్ప సహకారంతో నిలబెట్టిన గణేశ విగ్రహం అందరిని ఆకట్టుకుంది.

# కీళ్ల పనితీరును సంరక్షించడంలో....

### ఫిజియోథెరపీ ఎంతగానో సహాయపడుతుంది : డాక్టర్ తాడివలస దేవరాజు



చీరాల, (శుభోదయం న్యూస్):కీళ్ల పనితీరును సంరక్షించడంలో కీళ్ల నొప్పిని తగ్గించడంలో మరియు సాధారణ జీవన నాణ్యతను పెంచడంలో రోగులకు ఫిజియోథెరపీ ఎంతగానో సహాయపడుతుంది అని డాక్టర్ తాడివలస దేవరాజు తెలిపారు. ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా చీరాల విటల్ నగర్ లోని చైతన్య మనోవికాస కేంద్రం నందు డైరెక్టర్ వెంకన్న బాబు అధ్యక్షతన శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజుకు మరియు ఫిజియోథెరపిస్ట్ మరియు ప్రిన్సిపల్ మాధురికి సన్మాన కార్యక్రమం నిర్వహించి, ఫిజియోథెరపీ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు, మరియు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వారు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గణేష్ వేడుకలను స్నేహభావంతో జరుపుకోవాలి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరులో అత్యంత వైభవంగా ఐదు రోజులపాటు పూజలు అందుకునే గణనాధుల నిమజ్జన కార్యక్రమం స్నేహభావంతో సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలి అని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకట రాజేష్ లు అన్నారు. ఆదివారం స్థానిక సిఐ కార్యాలయం నందు గణేష్ విగ్రహ కమిటీ సభ్యులతో వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిమజ్జన సమయంలో తీసుకోవలసిన



జాగ్రత్తలను సూచించారు. ముఖ్యంగా నిమజ్జన సమయంలో మత్తు పదార్థాలు, మద్యం లాంటి దురలవాట్లకు దూరంగా ఉండి, పోలీస్ లకు సహకరించి వేడుకలను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని వారు సూచించారు. విగ్రహ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా మేము ముందు పోవాలి ,మేము ముందు పోవాలి అనే గొడవలు సృష్టించకుండా సంయమనంతో నడుచుకోవాలని వారు తెలిపారు. చట్టాన్ని అతిక్రమిస్తే చట్టం తన పని తాను చేస్తుంది అనే విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏల్చూరి బాలకొండలరావ్, కోటా సురేష్ బాబు, గాయక వాడ శివాజీ రావు, గద్దె శేషు, మాల్యాద్రి, నీరు కట్టు నాయబ్ రసూల్, వరి కూటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# " జాతీయ అవార్డు అందుకున్న దుత్తలూరు వాసి "



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): దుత్తలూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గుండ్రా మనోజ్ కుమార్ "పాన్ ఇండియా ఐకానిక్ ఉపాధ్యాయ అవార్డు"ను అందుకున్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెప్టెంబరు 5 పురస్కరించుకుని "ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్" మరియు "ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్" వారి ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులోని కెన్నెడి నెక్స్ట్ జనరేషన్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన "పాన్ ఇండియా ఐకానిక్ ఉపాధ్యాయ అవార్డు" ను దుత్తలూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గుండ్రా మనోజ్ కుమార్ అందుకున్నారు. ఇతను వింజమూరులో గల స్థానిక శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లోని గణిత ఉపాధ్యాయునిగా చేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలలో బోధిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు మరియు ప్రొఫెసర్లకు ఈ అవార్డులు అందజేశారు. గత ఏడాది అందజేసిన సౌత్ ఇండియా ఐకానిక్ ఉపాధ్యాయ అవార్డును కూడా మనోజ్ కుమార్ పొందారు . ఈ అవార్డు రావడం పట్ల అతనికి శ్రీ వివేకానంద హై స్కూల్ ప్రిన్సిపల్ గారైన శ్రీ మద్దూరు. గోపాల్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తన తోటి ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు అతని గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు. మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డుకి ఎన్నికైనందుకు సంతోషంగా ఉందని చెబుతూ క్రమశిక్షణ, కృషి, మంచి వ్యక్తిత్వం ఉంటే ఎంతటి గొప్ప విజయాలనైనా సాధించవచ్చని చెప్పారు. ఈ అవార్డును తన తల్లిదండ్రులకు అంకితమిస్తున్నానని తెలియజేశారు.

# ఒంగోలు పోతురాజు కాలువను ఆధునికరించాలి

### పోతురాజుకాలవా - లేక చెత్తకుప్ప?



ఒంగోలు, (శుభోదయం న్యూస్) : ఒంగోలు నగరానికి ఉత్తరం వైపు ఉన్న పోతురాజు కాలువ ఆధునికరించాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ డిమాండ్ చేస్తుంది.. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం పోతురాజు కాలువను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ పోతురాజు కాలువ ఆక్రమణలకు గురై చెత్తా చెదారాలు మొక్కలతో నిండి డంపింగ్ యార్డ్ గా మారింది ఒంగోలు నగరంలో భారీ వర్షాలు వచ్చినప్పుడు నగరంలోని రోడ్లన్నీ జలమయి వర్షపు నీరు షాపులు ఇండ్ల లో కి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నావు పోతురాజు కాలువను పూడిక తీసి ఆధునికరిస్తే వర్షపు నీరు పోతురాజు కాలువలోకి పోయి నగరం జలమయి కాకుండా ఉంటుంది గత ప్రభుత్వం పోతురాజు కాలువ పనులను ప్రారంభించి పూర్తిగా కాకుండా నిలిపివేశారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పోతురాజు కాలువను ఆధునికరించాలని నగర ప్రజలు కోరుతున్నారు. సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు మాట్లాడుతూ నగరంలోని ప్రజలు ఇల్లు శుభ్రంగా పెట్టుకుంటారు చెత్త కాలవలో వేస్తున్నారు కొందరు కాలువలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు దీనివలన వర్షం వచ్చినప్పుడు కాలువలు షీల్డ్ పేరుకుపోయి రోడ్లమీదకి వర్షపు నీరు వస్తుంది మున్సిపల్ అధికారులు చెత్త వేయకుండా ఇంటి యజమానులకు చైతన్యం చేయాలని కోరారు. పోతురాజు కాలువలో చెత్త పేరుకుపోయి మురికి దుర్గంధం వలన ఈగలు దోమలు వలన ప్రజలు విరోచనాలు విష జ్వరాలు పాలవుతున్నారు దోమలు ఉత్పత్తి కేంద్రంగా పోతురాజు కాలువ మారింది దోమల వలన మలేరియా టైఫాయిడ్ చికెన్ గునియా వ్యాధులు వ్యాపించి రోగాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పోతురాజు కాలువ బహుళ ప్రయోజనకరంగా ఆధునికరించాలని కాలువపై రెండు ప్రక్కల రోడ్లు నిర్మించి ఆ ప్రాంతం అభివృద్ధికి తోపాటు నగరంలోని ట్రాఫిక్ రద్దీ తగ్గటానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్ అధికారులు పోతురాజు మీద దృష్టి పెట్టి తగిన నిధులు తెప్పించి ఆధునికరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దన్నారపు మస్తాన్రావు. బి. పాండు. సముద్రాలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మరమ్మతులు చెయ్యాలి

### మండల మాజీ అధ్యక్షులు బొద్ధపు చిన్నారావు డిమాండ్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ) : పరవాడ మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో రోడ్లు మరమ్మతులు చెయ్యాలని ప్రభుత్వంలో వున్న ప్రజాప్రతినిధులు ను కోరిన పరవాడ వైఎస్ఆర్సిపి మాజీ మండల అధ్యక్షులు బొద్ధపు చిన్నారావు...రోడ్లు మీద ప్రయాణించే వాహన చోదకులు చూసుకెళ్లండి ...ఆధ్వాన రహదారులు – ఎటు చుసినా గుంతలే గుంతలు రోడ్ల మరమ్మతులుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టేనా...! అని అన్నారు.కారో.. బైకో ఎక్కి రోడ్డు మీదకొస్తే సౌకర్యవంతంగా ప్రయాణించే పరిస్థితులు లేవు. తారు అంతా కొట్టుకుపోయి పైకి తేలి చెల్లాచెదురైన కంకర తో ఎక్కడికక్కడ రోడ్లు పెద్ద పెద్ద గుంతలు పడి వాటిలో నీళ్లు నిండి బురదమయమై మనం ప్రయాణం చేస్తోంది రోడ్డు మీదేనా? అన్న అనుమానం



వచ్చేలా రహదారులు ఘోరంగా మారాయి. పరవాడ మండల పరిధి లో పరవాడ నుండి అసకపల్లి వెళ్లే రోడ్డు, లంకెలపాలెం నుండి పరవాడ మీదుగా అచ్చుతాపురం పయనించే రోడ్డు, పరవాడ సినిమా హాల్ జంక్షన్ కూడలి, గాజువాక నుండి యలమంచిలి వెళ్లే ప్రధాన రహదారి పెద్ద పెద్ద గుంతలతో దర్శనమిస్తుంది. లంకెలపాలెం నుండి పరవాడ మీదుగా వెళ్లే బొగ్గు లారీలు వలన పూర్తిగా ధ్వంసమైన భారీ స్థాయి లో గుంతలు ఉండటంతో అటువైపుగా ఆ రోడ్ పై ప్రయాణికులు ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. నిత్యం ఈ రోడ్ మీదుగా గ్రావల్ లారీలు, ఎన్.టి.పి.సి ఫ్లై యాస్ లారీలు, హిందూజా, ఎస్.ఇ.జెడ్, బొగ్గు లారీలు, ఫార్మా కంపెనీ బస్సులు, ఆర్టీసీ బస్సు లు వందలాది భారీ వాహనాలు తో నిత్యం రద్దీ గా ఉంటూ రాకపోకలు సాగిస్తాయి.కానీ ఆ రోడ్డులు ప్రయాణికులకి, డ్రైవర్ లకు, సాధారణ ప్రజలకు వాళ్ళ పాలిట నరకంగా మారిందనే చెప్పవచ్చు. భారీ వాహనాలు గోతుల్లో దిగి దెబ్బతింటున్నాయి. గత ప్రభుత్వంలో రోడ్లు భవనాల శాఖ నిర్లక్ష్యం కారణంగా మండలంలో ప్రధాన రహదారులన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయి.ఎక్కడికక్కడ రోడ్లు గుంతలు పడ్డాయి.దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలకు ఆ రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఎక్కడ ఏ గోతు ఎంత లోతు ఉందో అంచనా వేయలేని చాలామంది ప్రయాణికులు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. ఎటు చూసినా గోతులతో దర్శనం ఇవ్వడంతో ప్రయాణం నరకయాతనగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పైడిమాంబ ఆలయం, ఉటగడ్డ జంక్షన్ వద్ద పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వర్షం పడితే చెరువులా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. అలాగే పరవాడ నుండి లంకెలపాలెంకి వెళ్లే రహదారి



పలుచోట్ల ద్విచక్రవాహనంపైనే కాదు కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు. ఏళ్ల తరబడి మరమ్మతులు చేయకపోవడం, ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వానలకు ప్రధాన రహదారులు అన్ని దెబ్బతిన్నాయి. మరి నేడు నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కనీసం తాత్కాలిక మరమ్మతులకైనా నిధులు మంజూరు చేసి ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించి దెబ్బతిన్న రోడ్లన్నీ మరమ్మతులు చేపట్టి తగు చర్యలు సత్వరమే చేపట్టాలని స్థానికనాయకులు బొద్ధపు చిన్నారావు కోరుతున్నారు.

# ఘనంగా గణపతి, నాగ దేవతల ప్రతిష్ఠ





తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ లోని శ్రీ కోదండరామాలయం ఆవరణంలో నూతనంగా గణపతి మరియు నాగదేవతల ప్రతిష్ఠ జరిగింది. వేదమంత్రాలతో పండితులు వాటిని ప్రతిష్టించారు. ప్రతిష్టించిన తర్వాత పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

# ఘనంగా జరిగిన గాడి మహేంద్ర జన్మదిన వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా హ్యూమన్ రైట్స్ కన్వీనర్, పామూరు పట్టణ రియల్ ఎస్టేట్ వ్యాపారి గాడి మహేంద్ర జన్మదిన వేడుకలు ఆయన మిత్రులు అభిమానుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు మహేంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# తూర్పువీధి గణనాధునికి ప్రత్యేక పూజలు ప్రముఖులను సన్మానించిన తోట రవికుమార్





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని తూర్పువీధి నందు ఏర్పాటుచేసిన గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బోయళ్ళ నారాయణరెడ్డి, తోట రవికుమార్, ఉప్పలపాటి హరిబాబు, వరికూటి చిరంజీవి, వరికూటి హనుమంతరావు, గుత్తి రాజా, కోటిరెడ్డి, అనిల్ రెడ్డి, కొండిశెట్టి రమణయ్య, సోమిశెట్టి వెంకటనారాయణ, మెంటా నరసింహారావు, పందిటి



హరీష్, శ్రమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు,ఎన్ సాంబయ్య, యాట రాఘవేంద్ర, జెసిబి కోటిరెడ్డి, సరాబు చంద్ర తదితరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి పూజ అందుకునే విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం, ఆలయ కమిటీ సభ్యులు తోట రవికుమార్ ప్రముఖులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. స్వామి చల్లని దీవెనలతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతాంగం, వ్యాపార రంగం అభివృద్ధి చెంది ప్రజలంతా సంతోషకర జీవనం గడపాలని భగవంతున్ని కోరుకున్నట్లు వారు తెలిపారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, జనసేన నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సకల గణాలకు అధిపతి వినాయకుడు...

## దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి




దోమ, (శుభోదయం న్యూస్ ): సకల గణాలకు అధిపతి అయిన వినాయకుడి నవరాత్రుల దినోత్సవాలను ఘనంగా జరుపుకోవాలి. అని దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి పేర్కొన్నారు.శనివారం దోమ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నేతాజీ నగర్ ఇతర కాలనీల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక మండపాల దగ్గర నిబద్ధతతో శాంతి యుతంగా నిర్వాహకులు ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.గ్రామ పంచాయతీ దగ్గర వైశ్య సంగం వాళ్ళు నేతాజీ నగర్లో యువకులు విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, వైస్య సంగం నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు .నేతాజీ నగర్లో పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,వార్డ్ సభ్యులు సాయిలు,రాజేందర్,మాణిక్యం,యువకులు నిర్వాహకులు పాల్గొన్నారు.





ఘనంగా వినాయక చవితి...

# కొలువుదీరిన గణనాథులు..

సిరిసిల్ల, (శుభోదయం న్యూస్): వినాయక చవితి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్ లో వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. పట్టణంలో విభిన్న రూపాలలో వినాయకుడి విగ్రహాలు ప్రతిమలు మండపాల్లో కొలువుదిరాయి. ఈ సందర్భంగా భక్తులు విఘ్నేశ్వరుడి ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేస్తున్నారు.

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి యువమోర్చా అధ్యక్షులు కాంపల్లి రఘుబాబు సతీమణి లక్ష్మీప్రసన్న జన్మదినం సందర్భంగా....

## అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం



రామగుండం, సెప్టెంబర్08, (శుభోదయం న్యూస్) : స్థానిక రామగుండం లోని తబిత ఆశ్రమ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి యువమోర్చా అధ్యక్షులు ఇండిపెండెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కాంపల్లి రఘుబాబు సతీమణి లక్ష్మీప్రసన్న జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం తబిత ఆశ్రమంలో కేక్ కట్ చేసి అనంతరం అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ..తను ఇక ముందు నియోజకవర్గంలో చేయబోయే కార్యక్రమాలను కె.ఆర్ ఫౌండేషన్ ద్వారా చేయబోతున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా ఈరోజు తబిత ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారి కే.ఆర్ ఫౌండేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి మిత్రులు, కే.ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

# 13వ డివిజన్ లో కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న కటుకు ప్రవీణ్ కుమార్

## ఏజెండాతో కూడిన కరపత్రాన్ని గడపగడపకు పంపిణీ



గోదావరిఖని (శుభోదయం న్యూస్) : స్థానిక 13వ డివిజన్ విట్టల్ నగర్ లో ఆర్కే గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్ రాబోయేరామగుండం నియోజకవర్గంలోని 13వ డివిజన్ విట్టల్ నగర్ లో కార్పొరేటర్ గా పోటీ చేస్తున్నా కటుకు ప్రవీణ్ కుమార్ విట్టల్ నగర్ పలు సమస్యలపై నిరంతరం ప్రజల్లో



ఉంటూ ప్రజల సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్నకటుకు ప్రవీణ్ కుమార్ ఈ రోజు తన ఏజెండాతో కూడిన కరపత్రాన్ని విడుదల చేసి గడపగడపకు తిరుగుతూ తన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్ద మనుషులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ లో కటుకు ప్రవీణ్ కుమార్ కి మద్దతు తెలుపుతామని ప్రకటించడం జరిగింది.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశ వ్యాప్త ఉద్యమాలకు సిద్ధం కండి

## టి శ్రీనివాస్(ఐ ఎఫ్ టి యు) జాతీయ ప్రధాన కార్యదర్శి



రామగుండం, సెప్టెంబర్08, (శుభోదయం న్యూస్) : : గోదావరిఖని ఆదిత్య హెూటల్ బ్యాంక్ హాల్ లో రెండు ఐ ఎఫ్ టి యు ల ఆధ్వర్యంలో ప్రాంతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ ప్రాంతీయ సదస్సులో టి. శ్రీనివాస్ (ఐ ఎఫ్ టీ యు) జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎం. శ్రీనివాస్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐ. కృష్ణ ( ఐ ఎఫ్ సి యు )రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూపొందించిన భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక సురక్ష సంహిత సాక్ష్య ఆది నియమం మరింత కఠినంగాను ప్రమాదకరంగాను ఉన్నాయన్నారు. ఈ చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన మరుక్షణమే 650 జిల్లాల్లో 16 వేల పోలీస్ స్టేషన్లో పరిధిలో హడావుడిగా అమలు చేస్తున్నారన్నారు. ఈ చట్టంలో మరో 20 కొత్త నేరాలను చేర్చారని మొత్తం మీద 33 కొత్త శిక్షలు 83 కొత్త రకాల జరిమాణాలు విధించే అవకాశం కల్పించాయన్నారు ఈ చట్టాల రూల్స్ కష్టడికి లాకప్ నియమాలను అధిగమిస్తే ఏ పౌరుడైన ఏ క్షణంలోనైనా కస్టడీలోకి తీసుకోవచ్చని ఈ చట్టాల వల్ల పోలీసులకు విస్తృత అధికారాలు లభించాయని ఈ చట్టాలు టెర్రరిజానికి వచ్చిన కొత్త నిర్వచనం ప్రకారం ప్రజలను ఎవరినైనా జైలుకు పంపే ప్రమాదం ఉందని రాజ్యాంగబద్ధంగా నిరాహార దీక్షలు ధర్నాలు సమ్మెలు చేసే వారిని అరెస్టులు చేసి జైలుకు పంపే అధికారం పోలీసులకు పూర్తి అధికారాలు ఇచ్చారన్నారు. అదేవిధంగా కేంద్రం బిజెపి పాలకులు



స్వదేశీ విదేశీ బడా కార్పోరేట్ సంస్థల ప్రయోజనాలకు అనుగుణంగా దేశ కార్మిక వర్గం యొక్క ఆర్థిక ఉపాధి ఉద్యోగ ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వారి మౌలిక హక్కులను రద్దు చేసే విధంగా నాలుగు లేబరు కోడ్లను రూపొందించి అమల్లోకి తెచ్చాయన్నారు. ఈ లేబర్ కోడ్స్ వల్ల దేశ కార్మిక వర్గాన్ని పెట్టి చాకిరి చేసే విధంగా మరింత బానిసత్వంలోకి మధ్యయుగాల పరిస్థితుల్లోకి నెట్టే విధంగా ఉన్నాయన్నారు ఈ లేబర్ కోడ్స్ వలన కార్మికుల కనీస వేతనాలు ఉపాధి ఉద్యోగ భద్రత వారికి చట్టబద్ధంగా లభించే సామాజిక భద్రత ప్రయోజనాలు ప్రశ్నార్థకంగా మారాయి అన్నారు ప్రస్తుతం దేశంలో కార్మిక వర్గం 75% మంది కార్మికులు 71.2% ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నారన్నారు వీరికి కనీస వేతనం వర్తించదు అందువలన దేశ ప్రజల కార్మికుల ప్రాథమిక హక్కులను అత్యంత ప్రమాదకరమైన నూతన నేర చట్టాలను నాలుగు లేబరు కోడ్స్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు...ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులను పూజిస్తూ కాంట్రాక్టర్స్ కార్మికులను నియమిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం సంస్థలు వివిధ విభాగాలు పనిచేస్తున్న 3 లక్షల మంది ఈ కార్మికులకు కనీస వేతనము సమాన పనికి సమాన వేతనము ఇతర చట్టబద్ధ హక్కులు లభించని పరిస్థితి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వివిధ విభాగాలు పనిచేస్తున్న స్కీం వర్కర్లు కార్మికులుగా ఉద్యోగులుగా గుర్తింపు లేదన్నారు కనీస వేతనాలు సామాజిక భద్రత సౌకర్యాలు లేవన్నారు మన రాష్ట్రంలో 73 షెడ్యూల్ రంగాల్లో పనిచేస్తున్న ఒక కోటి 20 లక్షల మందికి గత దశాబ్ద కాలంగా కనీస వేతనాలు జీవోలు విడుదల కాలేదన్నారు. మోటార్, హమాలి, తదితర రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డులు లేవు ఈ విధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం పోరాటాలను తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు... ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలో కి రాగానే కార్మిక ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కార్పొరేట్ సంస్థలు అనుకూలంగా చట్టాలను సవరణ చేస్తూ కార్మికులను బానిసలుగా తయారు చేసే విధంగా ఈ ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయన్నారు అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ అవుట్సోర్సింగ్ కారం కులం తీసుకువచ్చి కనీస వేతనాలు లేకుండా కాయ కష్టం చేసే కార్మికులకు ఒక పద్ధతి ప్రకారం గా వేతనాలు చెల్లించే పరిస్థితి లేదు అతి తక్కువ వేతనాలతో ని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న అన్ని రంగాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. కనుక భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు ఉభయ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చాయని ఈ పిలుపులో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం బాధ్యత కార్మిక వర్గంపై ఉందని వారు పిలుపునిచ్చారు.ఈ ప్రాంతీయ సదస్సు కు 2.ఐ ఎఫ్ టీ యు ల జిల్లా అధ్యక్షులు ఈ నరేష్,ఈ రాజేందర్ లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా వక్తలు గా 2.ఐ ఎఫ్ టీ యు ల రాష్ట్ర నాయకులు ఏ వెంకన్న, ఎం డి చాంద్ పాషా, బి అశోక్, డి. బ్రహ్మానందం టీ శ్రీనివాస్, చిలుక శంకర్,ఈ రామకృష్ణ, జీ ఎం దుర్గయ్య, బిచ్చయ్య, ప్రసాద్,బుచ్చమ్మ, యాదగిరి, సురేందర్ లతో పాటు 200 వందల మంది అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరిక




గోదావరిఖని టౌన్, సెప్టెంబర్08, (శుభోదయం న్యూస్): స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అనుచరులు సుమారు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లోకి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్



ఠాగూర్ చేతుల మీదుగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కల్వ లింగస్వామి, గట్ల రమేష్, తిప్పారపు శ్రీనివాస్, చెరుకు బుచ్చిరెడ్డి,ఎండి అజీమ్, చంద్రశేఖర్ గౌడ్, వీరలింగం, జూలూరి అశోక్, దుర్గయ్య, సతీష్, కుమార్, కలీం, శ్రీనివాస్, శరత్, కుమార్, రామారావు, శివ, రంజిత్, కుమార్, దినేష్, జబ్బర్, తదితరులు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

### పాత పల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో 46 డివిజన్ గణపతి మండపంలో.....

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం, సెప్టెంబర్08, (శుభోదయం న్యూస్): రామగుండం కార్పొరేషన్ 46 డివిజన్ లో పాతిపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో గణపతి మండపంలో అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్



ఠాకూర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వడ్డించి గణపతి విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు కాలనీవాసులు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డివిజన్లో పర్యటిస్తూ పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుని కరుణతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రామగుండం నియోజకవర్గం లో పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆ గణేష్ మహారాజుని వేడుకున్నారు. కార్యక్రమంలో భక్తులు ,కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సాతి సెంటర్ ఫర్ ఇన్-సిటు & కోరిలేటివ్ మైక్రోస్కోపీ ప్రారంభోత్సవం




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సాతి సెంటర్ ఫర్ ఇన్-సిటు & కోరిలేటివ్ మైక్రోస్కోపీ ప్రారంభోత్సవం ఈ రోజు ఐఐటి -హైదరాబాద్‌లో జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ సైన్స్ %ఒ% టెక్నాలజీ శాఖ కార్యదర్శి అభయ్ కరాండీకర్ విచ్చేసి ప్రసంగిస్తూ కేవలం అధిక-నాణ్యత గల పరిశోధనా పత్రాలను రూపొందించడం కోసమే కాకుండా ఫలితాలు స్పష్టమైన సామాజిక ప్రభావాన్ని కలిగి ఉండేలా పరిశోధకులు ఈ సౌకర్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని గురుంచి చెప్పారు.ఈ ప్రాజెక్ట్ కు ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల సి బి ఐ టి (చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) ఒక కోటి రూపాయల స్పాన్సర్షిప్ చేసినందుకు, నిర్వాహకులు కృజ్ఞతలు తెలిపారు మరియు ప్రొఫెసర్ సి.వి.నరసింహులు సిబిఐటి ప్రిన్సిపాల్‌ని ముఖ్య అతిథి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఐఐటి -హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మరియు బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్మన్ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి



తనకల్లు, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని గోవిందువారిపల్లిలో సురేష్ కు చెందిన గొర్రెలను కుక్కలు దాడి చేసి చంపేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే గొర్రెలు కాపరి సురేష్ తన మందలో ఉన్న 20 గొర్రెలు గొర్రె పిల్లలుపై కుక్కలు దాడి చేశాయని వాటిలో 17 గొర్రెల మృతి చెందగా మూడు గొర్రెలకు తీవ్ర గాయాలైనట్లు బాధితుడు సురేష్ తెలిపారు వీటి విలువ దాదాపుగా 80 నుండి లక్ష రూపాయలు వరకు ఉంటుందన్నారు ఈ గొర్రెలే తనకు జీవనాధారం అని వాపోయారు.

## టంగుటూరులో వినాయక చవితి పర్వ దినోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): వినాయక చవితి పర్వదినం మరియు నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం టంగుటూరులో పలుచోట్ల వినాయక స్వామి వారి మండపాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.




ప్రధానంగా టంగుటూరులోని వాణి నగర్, శ్రీనివాస నగర్, చెల్లెమ్మ తోట, పురం సెంటర్, శివాలయం వీధి తదితర ప్రాంతాల్లో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. తదనంతరం బాల బాలికలకు ఆటల పోటీలు మరియు వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వాహకులు నిర్వహించడం జరిగింది.

### ఇండియన్ ఆర్మీకి స్వాగతం పలికిన టిడిపి నాయకులు..



స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్): టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సైనిక సిబ్బంది దేశవ్యాప్త సైకిల్ ర్యాలీ చేపట్టారు. కాశ్మీర్ లోని సియాచిన్ బేస్ నుంచి మొదలైన ఆర్మీ సైకిల్ యాత్ర ఆదివారం వినుకొండకు చేరుకుంది. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచనల మేరకు పట్టణంలోని 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, మాజీ ఆర్మీ, టిడిపి నాయకులు వెంకట్రావు, శివశక్తి సిబ్బంది, గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ ఎండ్లూరి కిషోర్ తదితరులు ఆర్మీ సైకిల్ ర్యాలీ సిబ్బందికి స్వాగతం పలికారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో సర్వే కొరకు ట్రైనింగ్

వసతులను పర్యవేక్షించిన

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ(శుభోదయం న్యూస్ ): నగరపాలక సంస్థ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలైన 32 వార్డులలో ఉన్న ప్రజలకు కలిగిన నష్టాన్ని గణించేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కాలేజ్ విద్యార్థులతో సర్వే నిర్వహించడానికి, ఆదివారం ఉదయం ఆంధ్ర లయోలా కాలేజ్ ఆడిటోరియం నందు తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ వారు కళాశాల విద్యార్థులకు సర్వేకు శిక్షణ కల్పించారు. ఆ శిక్షణకు కావాల్సిన సౌకర్యాలను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలించారు. ఈ సర్వేలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు కలిగిన సంపూర్ణ నష్టగణన జరుగుతుందని, సర్వే బృందం ప్రతి ఇంటికి వెళ్లి ఈ సర్వే ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తుంది, ఈ సర్వే ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన నార చంద్రబాబు నాయుడు రియల్ టైం లో పర్యవేక్షిస్తుంటారు.

### రెండు వేర్వేరు సంఘటనల్లో 40 ఎర్రచందనం దుంగలు స్వాధీనం, ముగ్గురు అరెస్ట్



స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్): తిరుపతి, కడప జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు సంఘటనల్లో 40 ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటారు సైకిల్ లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు స్మగ్లర్లును టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ లింగాధర్ లు శనివారం తెల్లవారుజామున కరకంబాడి అటవీ ప్రాంతంలోని తిరుపతి-కడప జాతీయ రహదారిలో ఆంజనేయపురం చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వచ్చిన ఒక కారును తనిఖీ చేపట్టగా అందులోని ఇద్దరు వ్యక్తులు కారు లో నుంచి దిగి పారిపోయారు. మరో



ఇద్దరిని టాస్క్ ఫోర్స్ టీమ్ పట్టుకో గలిగింది. వారు ఇద్దరు తమిళనాడు లోని సేలం జిల్లాకు చెందిన వారు. వారిని అరెస్టు చేసి, కారులోని 12 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఆర్ ఎస్ ఐ పి. నరేష్ టీమ్ కడప జిల్లా వేంపల్లి వద్ద చక్రాయపేట వద్ద కూంబింగ్ చేస్తుండగా మాలాబీళ్ల వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలతో వస్తుండగా చుట్టుముట్టారు. అందరూ పారిపోగా ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతను కడప జిల్లా చక్రాయపేట మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ ప్రాంతంలో పడి ఉన్న 28 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. ఈ రెండు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషను లో కేసులు నమోదు చేయగా సీఐ సురేష్ కుమార్, ఎస్ ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆఫరేషన్లలో స్థానిక అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక చవితి వేడుకలు



రెంటచింతల, (శుభోదయం న్యూస్): విఘ్నాలను తొలగిస్తూ, ముల్లోకాలకు ప్రీతిపాత్రుడై, గంభీర రూపంతో గణాధిపతిగా కొలువుదీరి విఘ్ననాయకుడై వర్ధిల్లుతూ సకలజనుల పూజలు అందుకుంటూ నవరాత్రి వేడుకలతో లోకంలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్న గణనాథుని చవితి వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సవాలతో వైభవంగా నిర్వహించి ఆరాధించారు. వీధి వీధి, వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసి గణనాధునికి తొలి పూజలు చేశారు.మండపాలలో విఘ్నేశ్వరుడి విగ్రహాలు, ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.విభిన్న రూపాల్లో కొలువుదీరిన వినాయకుడిని దర్శించుకున్న భక్తులకు నిర్వాహకులు ప్రసాదాలను పంపిణీ చేశారు.పలువురు మట్టి గణపతి ప్రతిమలను ఇంటిలోనే ప్రతిష్ఠించి పూజలు చేశారు. పసుపు, కుంకుమ, గంధం, గరిక పూలతో ప్రతిమలను అలంకరించి ఉండ్రాళ్ళు,పాయసం వంటి రకరకాల పిండి వంటలను గణపతికి నైవేద్యంగా సమర్పించారు. రెంటచింతలలోని ఆనంద పేటలో నిర్వహించిన చవితి వేడుకల్లో చిన్నారుల కోలాట సాంస్కృతిక కార్యక్రమం అలరించింది. ఈ సందర్భంగా ఆకుల వారి వీధిలో చిన్నారులు ఏర్పాటు చేసిన మండపంలో పలువురు ముస్లిం బాలురు వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొనడం మతసామరస్యానికి అద్దం పట్టింది.ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో రూ.4,500 లకు ఓ భక్తుడు కొనుగోలు చేసి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని భక్తజనానికి పంపిణీ చేశారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ కె. మోహన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను విద్యార్థులు, సిబ్బంది సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈసారి రెంటచింతలలో 33 చోట్ల వినాయక మండపాలు ఏర్పాటు కాగా యువకులు, మహిళలు ఉత్సాహంగా వినాయక చవితి వేడుకల్లో పాల్గొని భక్తిభావం చాటుకున్నారు.

# నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎక్కడ లోపం ఉండకూడదు

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



విజయవాడ (శుభోదయం న్యూస్ ):నగర పరిధిలో ఎక్కడనూ, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, విజయ టాకీస్ వద్దకు కుమరయ్య వంతెనలో వ్యర్థాలను చూసిన కమిషనర్ ధ్యానచంద్ర వెంటనే అక్కడి నుంచి వ్యర్థాలను తొలగించి పరిశుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర హెచ్.యం. ఆదివారం ఉదయం అజిత్ నగర్, గురునానక్ కాలనీ రోడ్, రమేష్ హాస్పిటల్ రోడ్, అమ్మ కళ్యాణ మండపం ప్రాంతం, సిద్ధార్థ కాలేజ్, విజయ



టాకీస్ తదితర ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, ప్రజల నుండి వ్యర్థాల సేకరణ ప్రతిరోజు జరగాలని, నగరంలో యధావిధిగా పారిశుధ్య నిర్వహణ క్రమ తప్పకుండా ప్రతిరోజు జరగాలని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగరంలోని సేకరిస్తున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు అజిత్ సింగ్ నగర్ లోని ఎక్సెల్ ప్లాంట్ లో తరలించారని, ఎక్సెల్ ప్లాంట్లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు అక్కడనుండి జిందల్ ప్లాంట్కి తరలిస్తూ వ్యర్థ నిర్వహణ చేస్తూ ఉండాలని, ఎక్సెల్ ప్లాంట్లలోని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావం లేని మిగిలిన 32 వార్డులలో కూడా పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ, నగరంలో ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పిస్తూ, ప్రజలకు పారిశుధ్య సంబంధించి ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు పర్యవేక్షిస్తుండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా విజయవాడ నగరపాలక సంస్థ వారితో సహకరించి వ్యర్థాలను విజయవాడ నగరపాలక సంస్థ వారి చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడే వ్యర్థాలను ఇవ్వాలని కోరారు.



# వరద బాధితులకు అండగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్

విజయవాడ, (శుభోదయం న్యూస్): విజయవాడ వరద ముంపు బాధితులకు అండగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ నిలిచింది. వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు సూచన మేరకు ఆయన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి సహకారంతో వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యాన విజయవాడ నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు ప్రతిరోజు స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు.

## అనుగు రాజు యాదవ్ విగ్రహం ఏర్పాటు కమిటీ ఎన్నిక



పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్): జై యాదవ్ జైజై మాధవ్ అంటూ గురజాల నియోజకవర్గంలోని యాదవ కుటుంబీకులు నినాదాలతో పిడుగురాళ్ల మండలంలోని అయ్యప్ప నగర్ గ్రామంలో షిర్డీ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో అఖండ పల్నాడును పరిపాలించిన అనుగు రాజు యాదవ్ విగ్రహ ఏర్పాటు కమిటీని ఆదివారం యాదవసోదరులు ఏర్పాటు జరిగినది.గౌరవ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి ఎమ్మెల్సీ, గౌరవ ఉపాధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు,బొంబోతుల శ్రీనివాస్, అధ్యక్షులు మేకల రాంబాబు, ఉపాధ్యక్షులుచింతల అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు బొమ్మన బోయిన నాగరాజు, తెల్ల మేకల సాంబశివరావు, పొల్ల శ్రీరాం యాదవ్,యారాసి వెంకట్రావు, గుత్తికొండ ఎలమంద, కార్యదర్శులు కొక్కెర కొండలు,గుర్రం శ్రీను, రాచకొండ కోటయ్య ,మువ్వ మల్లికార్జున, జంగాల సురేష్ , ట్రెజరరీ పచ్చిపాలసుబ్బారావు, ఆవుల తిరుమలయ్య, కార్యవర్గ సభ్యులు విసరాజుల అప్పారావు,బత్తుల వెంకటేశ్వర్లు, గండికోట వెంకటేశ్వర్లు, సంకుల వెంకటేశ్వర్లు, కుర్ర వీర లింగయ్య, చింతల శ్రీనివాసరావు,సంక్రాత్రి వెంకటేశ్వర్లు, వీర్ల పుల్లయ్య,సంకుల వెంకటేశ్వర్లు, నల్లగొర్ల కొండలు, మీడియా అడ్వైజర్లు టివి 5 రవీంద్ర ,జక్కుల కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## చెరువు...ఏరు....నది... ఏదైనా సరే వాటికి ఇవ్వవలసిన గౌరవం ఇస్తే....

మనం ఈ భూమి మీద మర్యాదగా బ్రతకగలుగుతాం.




స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్): బుడమేరు ఇది నది కాదు చిన్న ఏరు. దీనికి బెజవాడ దుఃఖదాయిని అని మరో పేరు కూడా. మైలవరం కొండల్లో పుట్టి బెజవాడ మీదుగా కొల్లేరు లో కలిసే ఏరు. ఏరు పుట్టిన చోటుకి బెజవాడకి మధ్య దూరం కేవలం నలభై కిలోమీటర్లు కంటే తక్కువే ఉంటుంది. మరి ఇంత చిన్న ఏరు, ఇంత తక్కువ దూరం మాత్రమే ప్రయాణించే ఏరు బెజవాడని ఎలా బెంబేలు ఎత్తించింది. ఎలా అంటే పాలకులు మరియు ప్రజలు నిర్లక్ష్యం. ఏరు ప్రయాణిస్తున్న దారిని వీళ్ళు సంవత్సరాల తరబడి పూడికలు తియ్యకుండా, అవకాశం ఉన్న దగ్గర కబ్జాలు చేసి, తాను కలవవలిసిన కొల్లేరును కొల్లగొట్టేసి తన దారిని మూసేస్తే, సమయం చూసి మూడు లక్షల మందికి దారి లేకుండా మూసేసింది. దీని ద్వారా మనం అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే, చెరువు...ఏరు....నది...ఏదైనా సరే వాటికి ఇవ్వవలసిన గౌరవం ఇస్తే మనం ఈ భూమి మీద మర్యాదగా బ్రతకగలుగుతాం. లేదంటే, వరదలు రూపంలో మనకి నరకం చూపిస్తాయి. వరదలు వచ్చినప్పుడు వీధి లో ఉండే పేదవాడైనా, విల్లా లో ఉండే ధనవంతుడైనా ఒకటే. ఆహార పొట్లాలు కోసం ఆక్రోశించాలి, మంచి నీళ్ళు కోసం పోటీ పడాలి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతకాలి. కరెంట్ ఉండదు, ఫోన్ లు పనిచెయ్యవు, కార్లు ఉన్నా ఉపయోగం ఉండదు, చివరికి బ్రతకలన్నా, చావాలన్నా కూడా భయపడే పరిస్థితి. అందుకే ఇకనైనా మేలుకొండి. లేదంటే ఈ వరదలు ఈ భూమి మీద మనకి స్థానం లేకుండా చేస్తాయి. ప్రకృతి ప్రకోపిస్తే పరిస్థితులు ఎంత దారుణంగా ఉంటాయో చూస్తున్నాం. మనిషి మారాలి. మన కోసం కాకపోయినా మన తరువాత తరాలు కోసమైనా ప్రకృతిని ప్రకృతి లాగే కాపాడుకోవాలి.... ఎందుకంటే కర్మ ఎవరినీ వదిలిపెట్టదు. ఏదో ఒక రూపంలో తిరిగి ఇచ్చేస్తుంది..

## తూపిలిపాలెం బీచ్ ను సందర్శించిన గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా గూడూరు డీఎస్పీ వి వి రామణ



స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్): గణేష్ నిమజ్జనం సందర్భంగా వాకాడు మండలం తూపిలిపాలెం బీచ్ వద్ద గణేష్ నిమజ్జనం కార్యక్రమానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నాయి అనే అంశం గురించి పరిశీలించిన గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా,ఈ సందర్భంగా అక్కడ భద్రత ఏర్పాట్లు పై తీసుకొన్న చర్యలు గురించి వివరించిన గూడూరు డిఎస్పి వెంకటరమణ, వాకాడు సిఐ హుస్సేన్ భాష ఇతర పోలీసు సిబ్బంది.

## చిన్ననాటి స్నేహితుల సహకారంతో వరద బాధితులకు సాయం అందిస్తున్న రైల్వే ఉద్యోగి చంద్రయ్య



కనిగిరి ఆర్ సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): విజయవాడలో వరదల తాకిడికి అతలాకుతలమైన ప్రజలకు రైల్వే ఉద్యోగి చంద్రయ్య మానవత్వంతో సాయం అందించారు. గత నాలుగు రోజుల నుంచి





వరద బాధితులకు ఆహారం, మంచినీళ్లు అందించడంతోపాటు, తనతో పాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితుల సహకారంతో ఆదివారం పండ్లు కూరగాయలు అందించారు. కనిగిరి నియోజకవర్గం పీసిపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామవాసి చంద్రయ్య రైల్వే డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేస్తూ 30 సంవత్సరాల నుంచి విజయవాడలో ఉంటున్నాడు.వరద బాధితులకు తన వంతు సహాయంగా సాటి మనిషికి, మానవత్వం దృక్పథంతో దేవినగర్ తన నివాసం ఉంటున్న ప్రాంతాలలో 500 పులిహోర ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ రిక్షా మీద వేసుకొని వర్షాన్ని లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి పంచారు. ఆదివారం 25000 ఖర్చు చేసి టమోటా, బెండ, మిర్చి, బంగాళదుంప ,క్యారెట్ వంటి కూరగాయలను అందించారు. రైల్వే ఉద్యోగి చంద్రయ్య కరోనా టైంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజలందరి మన్ననలు పొందటం హర్షించే విషయం.



# యాభై ఐదు వేలు రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న మస్తాన్ వలి

తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలంలోని కొర్తికోట గ్రామంలో వినాయకుని లడ్డు ప్రసాదం ను వేలం పాట లో కోర్తి కోట మాజీ సర్పంచ్ ఎస్ కే మస్తాన్ వలి దక్కించుకున్నారు. వినాయకుని లడ్డు ప్రసాదం ను వేలం పాట పడగా మస్తాన్ వలి అత్యధికంగా 55000 రూపాయలు పాడి వినాయకుని లడ్డు ప్రసాదం కైవసం చేసుకున్నారు.

## ప్రజా సేవకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కునగౌరీ శంకర్ కి జన్మదిన శుభాకాంక్షలు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్చెరు ప్రజా సేవకుడు నిరుపేదల పాలిట పెన్నిధి ఎవరికి కష్టమొచ్చినా నేనున్నాను అంటూ ముందుకు వచ్చే వ్యక్తి మంచితనానికి మారుపేరు కూన గౌరీ శంకర్ గౌడ్ కు నీ తమ్ముడు ఉమన్న ఆనంద్ గౌడ్ యువత బడుగు బలహీన వర్గాల ప్రజలు కూన గౌరీ శంకర్ గౌడ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అష్ట ఆశీర్వాదంతో వెలుగొందాలని ఎల్లప్పుడూ ఆ భగవంతుని కృప ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తమ్ముడు ఉమన్న గారి ఆనంద్ గౌడ్ తెలపడం జరిగింది. కూన గౌరీ శంకర్ గౌడ్ మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కుటుంబ సభ్యులకు నా తోటి మిత్రులకు నాకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తున్న యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు నా జన్మదిన సందర్భంగా మీ ఆశీర్వాదంతో మరింత ముందుకు వెళ్తానని నాకు తోచిన మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని నిరుపేదలే నా దేవులుగా వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని నా జన్మదిన సందర్భంగా నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అదేవిధంగా తమ్ముడు ఉమన్న గారి ఆనంద గౌడ్ కు తోటి మిత్రులకు శ్రేయోభిలాషులకు నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని కూన గౌరీ శంకర్ తెలపడం జరిగింది.

## వినాయకుడి దీవెనలతో అకాల వర్షాల ముప్పు తప్పి ప్రకృతి ప్రశాంతంగా ఉండాలి : నీలం మధు ముదిరాజ్

చిట్కుల్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): శనివారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని చిట్కుల్ గ్రామంలో తన ఇంటి ఆవరణలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి పూజలో



సతీసమేతంగా పాల్గొని ఆ ఘననాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్.ఈ సందర్భంగా ఆ లంబోధరుడి ఆశీస్సులతో ప్రజలంతా సకల విఘ్నాలు తొలిగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని మరియు అకాల వర్షాలు తగ్గి ప్రకృతి ప్రశాంతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## గణేష్ మండపాలను దర్శించుకున్న యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): బొల్లారం మున్సిపల్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని పలు కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను యువజన నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి దర్శించుకుని గణనాధులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొజ్జ గణపయ్య ఆశీస్సులతో ప్రజలకు ఎలాంటి విఘ్నాలు లేకుండా సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రవీణ్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చక్రపాణి, శేఖర్, యువజన నాయకులు దిగంబర్, మధుకర్ రెడ్డి, శ్రీను, ధన్రాజ్,సతీష్, సురేష్, ముత్తు, అనిల్, సింహాచలం, పండు, సాయి, జైరాం, మున్నా, ప్రసాద్, చందు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభయమివ్వు గణేశా అందరినీ చల్లగా చూడు వినాయకా

మండపాల్లో వెళ్లి గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్న యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్ చెరు పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానాల మేరకు ఎం డి ఆర్ ఫౌండేషన్ కో- ఫౌండర్, బీఆర్ఎస్



యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పట్టణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు వెళ్లారు. గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరినీ చల్లగా చూడు వినాయకా అంటూ ప్రార్థించారు. అందరూ ఐక్యమత్యంగా ఉండి నవరాత్రులను వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాదిరి ప్రిథ్వీరాజ్ ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపం సభ్యులు పాల్గొన్నారు.

### బునాధిగాని కాల్వను పూర్తి చేసి

# గోదావరి జలాలు అందించాలి....

### సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్..



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : ఈ నెల 10,11 వ తేదీల్లో అడ్డగుడూర్ మండల కేంద్రంలో ప్రారంభం అయే సీపీఎం మోటార్ సైకిల్ యాత్ర ను విజయవంతం చేయాలని రేపాక గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా అడ్డగూడూరు ప్రాంత ప్రజలకు సాగునీరు,తాగునీరు, అందించడంలో అలాగే బునాది గాని కాలువను పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనయి అని అన్నారు. అనేక దశాబ్దాలుగా పునాదుగాని కాలువను ప్రచార అస్సాలుగా వాడుకుంటున్నారు తప్ప కాలువను పూర్తి చేయడంలో పూర్తి చేయడంలో నిర్లక్ష్యానికి గురైతుందని ఆవేదన వ్యక్తం చేశారు 98 కిలోమీటర్ల పొడవున ప్రారంభమైనటువంటి బునాధిగాని కాల్వ పనులు నేటికి నత్తనడకన నడుస్తున్నాయి తప్ప కాల్వను పూర్తి చేయడంలో అధికారులు పూర్తిగా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవరిస్తున్నారు అన్ని అన్నారు ప్రభుత్వం తక్షణమే బునాధిగాని కాల్వ పనులు ప్రారంభించి అడ్డగుడూర్ ప్రాంత ప్రజలకు సాగు నీరు అందించాలని ఈ యాత్ర లో రైతులు స్వచ్ఛందగా పాల్గొని యాత్రని విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిత్తలూరి మల్లయ్య, ఎల్లయ్య,శ్రీను,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వ స్ఫూర్తి దివ్య ఆశీస్సులతో ఈ రోజు హైదరాబాద్ లో గల పొట్టి శ్రీరాములు తెలుగు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ విశ్వవిద్యాలయాల్లో, కళాశాలో, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వ స్ఫూర్తి యొక్క ప్రవచనాలు గురుంచి వివరించారు. సిబిఐటి కళాశాల సీనియర్ స్టాఫ్ మెంబెర్ డాక్టర్ జిఎన్ఆర్ ప్రసాద్ ని ఈ సందర్భంగా సన్మానించి షీల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఆధునిక ప్రపంచంలో ఉపాధ్యాయుని పాత్ర గురుంచి వివరించారు. అదేవిధంగా ఈ తరం విద్యార్థులు సాంకేతికత యొక్క ప్రయోజనాలను పొందడం మరియు సాంకేతికతను దుర్వినియోగం చేస్తున్నారు. మనం క్రమశిక్షణ మరియు పట్టుదల గురుంచి మన విద్యాసంస్థలో పాఠాలతో చెప్పాలి అని తెలిపారు.

### రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్

# అన్న సమారాధన కార్యక్రమం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ):గాజువాక నియోజకవర్గం. వడ్లపూడి ఆర్యవైశ్య యువజన సంఘం వారి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి 87 వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం



( జగన్) హాజరయ్యి అన్న సమారాధ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది వినాయకుడిని దర్శించుకోవడం జరిగింది అన్న సమారాధన కార్యక్రమానికి వడ్లపూడి యువజన సంఘం అధ్యక్షులు కారుమూరి రాజేష్, కూలుకూరి బలరాము. రెంటాల సుధాకర్, దుర్గపు రాము, వేటూరి సతీష్, వేటూరి సునీలు, దుర్గపు కిషోర్, ములుకూరు నానాజీ, రెంటాల ప్రసాదు, పచ్చిగోళ్ళ ప్రసాదు, అధిక సంఖ్యలో పురప్రజలు మహిళలు హాజరయ్యి అన్న సమారాధ కార్యక్రమం జయప్రదం చేశారు.

## ఘనంగా 87వ వార్డ్ లో వినాయకచవితి వేడుకలు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం. 87వ వార్డ్ లో వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం జగన్ పాల్గొని ప్రజలకు ముందుగా వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేసారు. వడ్లపూడి ఆలయంలో ఉన్న పంచముఖ వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం రాజులపాలెం,



అంబేద్కర్ కాలనీ, టీజెఆర్ నగర్, కణితి యాదవ్ స్ట్రీట్, కళింగ వీధి,పద్మశాలి వీధి, తెలుకల వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టి వినాయకుడినే పూజించాలని, స్వామి వారి కృపతో ప్రజలందరి జీవితాల్లో అడ్డంకులు తోలుగుపోవాలని, అందరూ ఆనందంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, పావడ రమణమూర్తి, కూటమి కుటంబ సభ్యులు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో తాతపూడి సుకుమార్ ని పరామర్శించిన....

### ఎం ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దేవరపల్లి బిక్షాలు మాదిగ



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలానికి చెందిన ఎంపీడీవో తాతపూడి సుకుమార్ ఈ మధ్యకాలంలో కంటి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి పొందుతున్న తన గృహమునకు మాదిగ ఉద్యోగుల సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దేవరపల్లి బిక్షాలు మాదిగ వెళ్లిపరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులుశ్రీ కత్తి ఐజాక్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీ మర్రి మోషే,కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు శ్రీ ముప్పవరపు ప్రేమ్ కుమార్ మాదిగ,, ఎం ఈ ఎఫ్ కనిగిరి నియోజకవర్గ నాయకులు శ్రీ లక్కి పోగు ఆంటోనీ మాదిగ, శ్ కొక్కిలిగడ్డ ప్రభాకర్ రావు, మంచాల నివాసరావు,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ గౌడ పేరు విజయకుమార్ మొదలైన ఎంఈఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# హత్య కేసు ఛేదించిన మోపిదేవి పోలీసులు




విజయవాడ, (శుభోదయం న్యూస్): మోపిదేవి మండలం, కోసురువారిపాలెం గ్రామానికి చెందిన బడే వెంకట రామాంజనేయులు అను అతను తన తండ్రి బడే సత్యనారాయణను గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు అర్ధరాత్రి 12.30 గంటల సమయం లో చంపేశారని ఇచ్చిన రిపోర్ట్ ఇచ్చారు. రిపోర్ట్ ప్రకారం వారి తండ్రి బడే సత్యనారాయణకు రేణుకమ్మ, రేణుకయ్య, వెంకట రామాంజనేయులు అను ముగ్గురు సంతానము ఉన్నట్లు, ముగ్గురికి అదే గ్రామంలోని వ్యక్తులతో వివాహం చేసినట్లు రేణుకమ్మ కు పెళ్లి సమయంలో పసుపు కుంకుమ క్రింద 3 ఎకరములు పొలం ఇచ్చినట్లు, ఇద్దరు కుమారులకు చెరొక 4 ఎకరములు ఇచ్చి మిగిలిన 10 ఎకరములు తన పేరున, తన భార్య పేరున ఉంచుకున్నట్లు, అదే విధముగా కోసురువారిపాలెంలో ఉన్న ఒక ఇంటిని వారి పేరున ఉంచుకున్నట్లు, కోసురువారిపాలెంలో ఉన్న మరొక ఇంటిని మరియు మోపిదేవి నందు ఉన్న వేరొక ఇంటిని రెండేసి పోర్షన్ లుగా విభజించి కొడుకులు ఇద్దరికీ సమానంగా ఇచ్చినట్లు, ఇదిలా ఉండగా రేణుకయ్య డిసెంబర్.2023 తేదీన అనారోగ్యకారణముగా చనిపోగా, మిగిలిన ఆస్తిని బడే సత్యనారాయణ, రేణుకయ్య పిల్లలకు గాని, భార్యకు గాని ఇవ్వకుండా తన కూతురు, చిన్న కొడుకు పిల్లలకు రాసేస్తాడని భయంతో రేణుకయ్య మావయ్య అయిన కోసూరు సాంబశివరావు, భార్య అయిన శాంతలక్ష్మి కలసి బడే సత్యనారాయణ ని అడ్డుతోలగించుకుంటే గాని ఆస్థిలో సమాన వాటా రాదని, ఆస్థి పంపకంలో అన్యాయం జరుగుతుందని భావించి, విశ్వనాథపల్లి కొత్తపాలెం నందు ఉంటున్న సాంబశివరావు మేనల్లుడు అయిన భూపతి రామలక్ష్మణ స్వామి ఏ రాము అనువానికి విషయము చెప్పి, అతని ద్వారా విశ్వనాథపల్లి కి చెందిన కన్నా సురేష్ ద్వారా రేపల్లె ఏరియా గంగడిపాలెం కు చెందిన సైకం నరేంద్రతో బడే సత్యనారాయణ ను హత్య చేయాలని మాట్లాడగా అతను సుఫారీ 2 లక్షలు అడుగగా, ఆవిధముగా ఇవ్వడానికి అంగీకరించి ఒక లక్ష రూపాయలు అడ్వాన్స్ ఇవ్వడమైనది. దానితో అతను, గతంలో పరిచయమున్న లంకెలవానిదిబ్బకు చెందిన తిరుమలశెట్టి దానియేలు, సొర్ల గొందికి చెందిన తమ్ము శ్రీ కృష్ణ, పులిగడ్డ కు చెందిన సైకం వెంకటేశ్వరరావు లను హత్య చేయడానికి తనతోపాటు రావడానికి మాట్లాడుకుని వాళ్ళకు డబ్బులు ఇచ్చి మాట్లాడుకున్నాడు. అనంతరం కోసూరు సాంబశివరావు, భూపతి రామలక్ష్మణ స్వామి ఏ రాము, సైకం నరేంద్ర, తిరుమలశెట్టి దానియేలు, తమ్ము శ్రీ కృష్ణ, సైకం వెంకటేశ్వరరావు కలిసి బడే సత్యనారాయణ ను కొంగలమందు పెట్టి చంపాలని, ఆవిధంగా చేయడం వలన సహజమరణంగా ఉంటుందని, మా మీద ఎవరికి అనుమానం కలగకుండా ఉంటుందని పథకము వేశారు. దానిని అమలు చేయడం కోసం నదిలో చేపల వేటకు వెళ్ళినట్లు వెళ్ళి బడే ఊరిలో సత్యనారాయణ ఇంటి పరిసరాలు చూసుకున్నారు. పథకమును అమలుచేయడానికి ది. 04.09.2024 తేదీని అనుకుని, ఆ రోజు సాయంత్రం భూపతి రామలక్ష్మణ స్వామి ఏ రాము, సైకం నరేంద్ర, తిరుమలశెట్టి దానియేలు, తమ్ము శ్రీ కృష్ణ, సైకం వెంకటేశ్వరరావులు రేపల్లెలో కలుసుకుని అక్కడినుండి రాత్రి రెండు మోటారు సైకిళ్ళ మీద బయలుదేరి కోసురువారిపాలెం వెళ్ళే కరకట్ట దారిలో కొంగలమందు నీటిలో కలిపి సిరంజీ లో ఎక్కించుకుని అనుకున్న ప్రకారం బడే సత్యనారాయణ ఇంటికి చేరుకుని, నరేంద్ర, భూపతి రామలక్ష్మణ స్వామి ఏ రాము తిరుమలశెట్టి దానియేలు, తమ్ము శ్రీ కృష్ణ, సైకం వెంకటేశ్వరరావు ఇంటిలోనికి వెళ్ళి వెనుక వైపు గదిలో పడుకుని ఉన్న బడే సత్యనారాయణకు నోరునొక్కి కదలకుండా పట్టుకొని కొంగలమందు ఇంజెక్షన్ చేసి, అతను కేకలు వెయ్యగా, ముఖము మీద, చాతి మీద గుద్దినట్లు ఆ కేకలు విని వచ్చిన అతని కూతురిని కూడా తోసి పారిపోయినారు. దర్యాప్తులో భాగంగా రాబడిన సమాచారం ప్రకారం ఈ రోజు ముద్దాయిలు అయిన కోసూరు సాంబశివరావు, భూపతి రామలక్ష్మణ స్వామి ఏ రాము, సైకం నరేంద్ర, తిరుమలశెట్టి దానియేలు, తమ్ము శ్రీ కృష్ణ, సైకం వెంకటేశ్వరరావు లను అరెస్ట్ చేసి వారి వద్దనుండి రెండు మోటార్ సైకిళ్లను, సెల్ ఫోన్ లను, గ్లౌజు లను, సీరంజి ని సీజ్ చేయడమైనది. సదరు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం గౌరవ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, మొవ్వ వారి తావున హాజరు పరుస్తాము. ఈ కేసును శ్రీ ఆర్. గంగాధర రావు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కృష్ణా జిల్లా వారు ప్రతిస్టాత్మకముగా తీసుకుని, వారి పర్యవేక్షణలో అవనిగడ్డ డీఎస్పీ , శ్రీ పి. మురళీధర్ ఆధ్వర్యములో, చల్లపల్లి సీఐ, శ్రీ కే. ఈశ్వర రావు దర్యాప్తులో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరా ఫుటేజ్ లను, మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ కేసును ఛేదించి ముద్దాయిలను అరెస్ట్ చేయడమైనది.ఈ కేసును దర్యాప్తు చేసిన చల్లపల్లి సీఐ , శ్రీ కే . ఈశ్వర రావుని మరియు దర్యాప్తులో సహకరించిన అదికారులు అయిన సీఐ అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల, అవనిగడ్డ, నాగాయలంక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లను మరియు సిబ్బందిని శ్రీ ఎస్ పి ప్రత్యేకంగా అభినందించారు.

# ఐదు వేల మొక్కలు నాటే కార్యక్రమం





బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్): ప్రకృతి ప్రియుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ గౌరవ కోణిదల పవన్ కళ్యాణ్ పిలుపులు మేరకు 5,000 మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కవిత సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదేరాజారావు అధ్యర్యం లో 5,000 మొక్కలు నాటే కార్యక్రమం ఈ రోజు తో విజయవంతం గా పూర్తి చేయడంజరిగినది కవిత సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదే రాజా రావు మాట్లాడుతు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ గౌరవ కోణిదల పవన్ కళ్యాణ్ గారి పిలుపులు మేరకు ప్రతి ఇంటి కి తైవాన్ జామ మొక్క (ఆరునేలల కు కాపు కాసేమొక్క) ను మరు ప్రోలు వారి పాలెంగ్రామంలో పంచడం జరిగినదిఈ కార్యక్రమంలో గుదే సుధారాణి గుదే కవిత దాసరి మరియమ్మ కోణతాల దీన కలంకురి రాజేష్ గుదే కార్తిక్ తదితరులు పాల్గొన్నరు.

## లక్ష్మీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పలు వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్, సెప్టెంబర్08, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని పట్టణంలో ఆదివారం లక్ష్మీ నగర్ లోని పలు వినాయక చవితి ని పురస్కరించుకొని గణపతి మండపాలను ఏర్పాటు చేసి గణపతి



విగ్రహాలను ప్రతిష్టించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు కాలనీవాసులు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లక్ష్మీ నగర్ లో పర్యటిస్తూ పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుని కరుణతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రామగుండం నియోజకవర్గం లో పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆ గణేష్ మహారాజుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో దోమల నివారణ కోసం ఫాగింగ్



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాలతో తుమ్మగుంట పంచాయతీ పరిధిలోని తుమ్మగుంట, శ్రీరంగాపురం గ్రామాలలో దోమల నివారణ కోసం శనివారం ఫాగింగ్ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జున రావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలకు అసౌకర్యం లేకుండా ఫాగింగ్ బ్లీచింగ్ శానిటేషన్ వంటి పనులు చేయడం వంటి కార్యక్రమాలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్య కోసం అన్ని చర్యలు ఎమ్మెల్యే ఉగ్ర తీసుకుంటున్నారని మల్లికార్జునరావు అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల రత్నమ్మ ఓబులేష్ టిడిపి నాయకులు పాలడుగు నాగేశ్వరరావు, ఇండ్ల రామకృష్ణ, రవి,బాలయ్య, బత్తుల కొండయ్య, దేవండ్ల వెంకటేశ్వర్లు, యోగయ్య చిన్న ఏడుకొండలు, మాచిపోకు చిన్న, వేముల రాజకుమార్,వినోద్ ప్రసాద్ బాలయ్య ,వెంకటేశ్వర్లు ,కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించిన.....

### లోక్ సభ ప్యానల్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ వారి సతీమణి శిరీష



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) :చీరాల నియోజకవర్గం దేశాయిపేట పంచాయితీ పరిధిలోని ఆమోదగిరిపట్నం గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ఆ గణనాథుడు కి ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి



భక్తులకు ప్రసాద వితరణ చేసిన లోక్ సభ ప్యానల్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ గారు మరియు వారి సతీమణి శ్రీమతి శిరీష ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సజ్జ హేమలత గారు మరియు పెద్ద ఎత్తున కూటమి నాయకులు ఎంపీ గారి అభిమానులు పాల్గొన్నారు.

## విజయవాడ జక్కంపూడి కాలనీలో వరద బాధితులను పరామర్శించిన పర్యటించిన మంత్రి డోలా!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): విజయవాడ జక్కంపూడి కాలనీలో వరద బాధితులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి సందర్శించి పరామర్శించడం జరిగిందని టిడిపి శ్రేణులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ సందర్భంగా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిస్థాయి అండగా ఉంటుందని, అదేవిధంగా నష్టపోయిన వరద బాధితులకు ప్రభుత్వం వైపు నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మరియు మెడికల్ క్యాంపులు ఇప్పటికే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

## కందుకూరు చరిత్రలో ఎప్పుడు లేని విధంగా.... 24 గంటల్లోనే దొంగతనం చేసిన దొంగను పట్టుకున్న పోలీస్ సిబ్బంది



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో శనివారం అర్ధరాత్రి పెద్ద బజార్లో గాయత్రి జ్యువెలరీలో దొంగతనం చేసిన దొంగను పట్టణ పోలీస్ సిబ్బంది ఎప్పుడు లేని



విధంగా 24 గంటల్లోనే పట్టుకుని రికవరీ చేయడం. అందులో భాగంగా ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యపాత్ర



పోషించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి నెల్లూరు ఎస్పీ కృష్ణ కాంత్ కి కందుకూరు డిఎస్పి ఏ శ్రీనివాసులుకి సీఐకే వెంకటేశ్వరరావుకి పట్టణ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద కొలువైయున్న.....

గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద కొలువై ఉన్న గణనాధునికి ఆదివారం పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పసాని గణేష్ దంపతులు, ముప్ప సాని మహేష్ దంపతులు, పలువురు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలోవర్షం సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 8: బాపట్ల జిల్లా ఆపద్బంధు గుంటూరు బాపట్ల జిల్లాల వరద ప్రభావితం బాధిత గ్రామాల ప్రజలకు రోటరీ నిత్యవసర సరుకులు కిట్స్ ఉచిత పంపిణీ ఆర్గనైజింగ్ క్లబ్ రోటరీ క్లబ్ ఆఫ్



పిడుగురాళ్ల లైమ్ సిటీ స్పాన్సర్ క్లబ్ రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో ఈరోజు వర్షం సైతం లెక్కచేయకుండా జోర్ను వానలో భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామంలో ఎస్సీ, బీసీ కాలనీలలో 274 నిత్యవసర కిడ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్త, సెక్రెటరీ వేజండ్ల శ్రీనివాసరావు సీనియర్ రోటరీ సభ్యులు శంకర్ శెట్టి రమేష్ బాబు మరియు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం.. కంచరపాలెంలో కూలిన రైల్వే గోడ



అమరావతి,: విశాఖలో కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ప్రమాదం తప్పింది. జోరు వానలకు తడిచి గోడలు కూలిపోతున్నాయి. మరోవైపు.. కంచరపాలెంలో రైల్వే గోడ కూలిన ఘటన చోటు చేసుకుంది. దీంతో.. తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. గవర కంచరపాలెంలో ఇళ్లకు ఆనుకొని రైల్వే గోడ ఉండటంతో.. అది కూలి కార్లు, బైక్ లు, కరెంట్ పోల్స్ ధ్వంసం అయ్యాయి. ఇదిలా ఉంటే.. కూలిన రైల్వే గోడ పక్కన వినాయక మండపం ఉంది. గోడ కూలిన సమయంలో వినాయక మండపంలో చిన్నారులు ఉన్నారు. అయితే.. మండపంలో ఉన్న చిన్నారులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వానలకు మిగిలిన రైల్వే గోడ ఎక్కడ కూలి విద్యుత్ స్తంభాలు, ఇంటిమీద పడిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు.. బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం బలపడి తీవ్ర వాయుగుండంగా మారనుంది. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో పలు ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఈ క్రమంలో.. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచనతో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అంతేకాకుండా.. విశాఖ, అల్లూరి జిల్లా, అనకాపల్లి, కాకినాడ, యానంలకు భారీ వర్షంతో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు విశాఖ వాతావరణ శాఖ అధికారులు. విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఫ్లాష్ ఫ్లాట్ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తీవ్రవాయుగుండం ప్రభావంతో తీరం వెంబడి గంటకి 40 నుంచి 50 కి.మీ గరిష్టంగా 70 కిలోమీటర్ల బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. రేపు సాయంత్రం లేదా రాత్రి పూరి- దిఘా మధ్య తీవ్ర వాయుగుండం తీరాన్ని దాటే అవకాశం ఉందన్నారు. కళింగపట్నం, భీమునిపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు విశాఖ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం.. కోస్తా జిల్లాల్లో అతిభారీ వర్షాలు



వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. కళింగపట్నంకి తూర్పున 280 కి.మీ., గోపాల్‌పూర్‌కి తూర్పు-ఆగ్నేయంగా 230 కి.మీ.,పారాదీప్ కి దక్షిణ-ఆగ్నేయంగా 260 కి.మీ , దిఘాకి దక్షిణంగా 390 కి.మీ దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. రేపు సాయంత్రం లేదా రాత్రి పూరీ- దిఘాల మధ్య వాయుగుండం తీరాన్ని దాటే అవకాశం ఉంది. రానున్న రెండు రోజులలో కోస్తా జిల్లాలలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ శాఖ ముఖ్య అధికారి కేవీఎస్ శ్రీనివాస్ వెల్లడించారు. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, యానాంలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదైయ్యే (ఫ్లాష్ ఫ్లడ్ ) అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు గరిష్టంగా 70 కిలోమీటర్లు బలమైన గాలులు వీచే అవకాశం ఉందని కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. రానున్న మూడు రోజులు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. కళింగపట్నం, భీమిని పట్నం, గంగవరం, కాకినాడ పోర్టులలో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గడిచిన 24 గంటలలో అత్యధికంగా విజయనగరంలో కళింగ పట్నం 11 సెంటిమిటర్ల వర్షపాతం నమోదైంది.

### ఉమ్మడి విశాఖలో కుండపోత వర్షం

ఉమ్మడి విశాఖలో భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. విశాఖలో కుండపోతగా వర్షం కురుస్తోంది. భారీ వర్షాలు కురుస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పాత బిల్డింగ్‌ల వద్ద ఉండొద్దని అధికారుల సూచనలు చేశారు. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ విభాగం సూచించింది. రానున్న 24 గంటల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## అక్కడ ఒక రూల్.. తెలంగాణ లో మరో రూలా



అక్కడ ఒక రూల్.. తెలంగాణలో మరో రూలా ? అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్ లో హరీష్ రావు మాట్లాడుతూ.. ఈ మీడియా సమావేశం ఆవేదన తో పెడుతున్నాను అన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ, ఎస్టిమేట్ కమిటీల ఏర్పాటుకు ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. సమావేశాలు ముగిసి 38 రోజులు అవుతున్నా వాటి పై ఈ ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేత వేణుగోపాల్ పీఏసీ చైర్మన్ గా భాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అక్కడ ఒక రూల్ .. తెలంగాణలో మరో రూలా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నారు. ఆ రాజ్యాంగం తెలంగాణకు వర్తించదా ? అని అన్నారు. మండలిలో ప్రతిపక్ష నేతగా మధుసూధనా చారి పేరు ఇచ్చి 40 రోజులు అవుతోందిదాని పై కూడా నిర్ణయం లేదన్నారు. ఈ ఆలస్యాలకు కారణం ఏమిటీ ? శాసన సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు విద్యావంతుడు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ,పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ, ఎస్టిమేట్ కమిటీ , మండలిలో ప్రతిపక్ష నేత నియామకాల పై వెంటనే నిర్ణయం తీసుకోవాలని శ్రీధర్ బాబును కోరుతున్నా అని తెలిపారు. రాహుల్ గాంధీకి ఈ విషయమై ట్వీట్ కూడా చేస్తా అన్నారు. రైతు రుణమాఫీ జరగలేదని సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. నా చావు కు కారణం క్రాప్ లోన్ అవ్వక పోవడం అని సూసైడ్ నోట్ రాశారని తెలిపారు. తన తల్లి కి తనకి కలిసి ఉన్న రేషన్ కార్డు ఉండడం వల్ల రుణమాఫీ కాలేదన్నారు. బ్యాంక్ మేనేజర్ రుణమాఫీ జరగదు అని చెప్పడంతో బాధ పడ్డాడని, ప్రభుత్వ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రేషన్ కార్డు అవసరం లేదు అని చెప్పింది.. కానీ అది అవాస్తవం అన్నారు. రాష్ట్రం లో శాంతి భద్రతల పరిస్థితి గురించి మాట్లాడాను .ఇది వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు. పోలీసు అధికారుల ఎవరి వత్తిడికో తలొగ్గి మాట్లాడొద్దన్నారు. కేసీఆర్ హాయంలో పోలీసులకు స్టేషనరీ ఖర్చుకు నెలకు డబ్బులు కేటాయించామన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు ..దాని పై పొలిసు అధికారుల సంఘం ఎందుకు మాట్లాడదు ? అని ప్రశ్నించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పోలీసులకు సరెండర్ లీవ్ ఏంక్యాష్ మెంట్ ఎందుకు కావడం లేదు ..దానిపై పొలిసు అధికారుల సంఘం ఎందుకు ప్రశ్నించదన్నారు. ప్రభుత్వం పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. అందరికీ రుణమాఫీ చేస్తాం అని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత మాట మార్చారన్నారు. ప్రభుత్వ తీరు వల్ల కుటుంబాల మధ్య గొడవలు అవుతున్నాయన్నారు. తల్లికొడుకులు,

## కాపు కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం

ప్రారంభించిన ఎమ్మెల్యేవేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 8 : వినాయక చవితి సందర్భంగా కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో కాపు కమిటీ వారు ఏర్పాటు చేసిన శ్రీ వినాయక మండపాన్ని సందర్శించి కమిటీ వారి ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో నాయకులు కాపు కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీటీడీ అన్ని ఆలయాల్లో తిరుపతి లడ్డూలు.. హైదరాబాద్‌లో ఎక్కడంటే..



**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇక నుంచి హైదరాబాద్ నగరంలో కూడా తిరుమల లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. భాగ్యనగరంలో భక్తులందరికీ లడ్డూలు అందుబాటులో ఉంచేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఎన్నో ఏళ్లుగా వారానికి ఒకసారి మాత్రమే లభించే తిరుపతి లడ్డూను ఇకపై అన్ని రోజులూ అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని హిమాయత్‌నగర్ టీటీడీ ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ ప్రభు, నిరంజన్ తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భక్తులకు ఇక నుంచి ప్రతిరోజు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించనున్నట్లు తెలిపారు. హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భక్తులకు అందుబాటులో ఉంటుంది. ఈ లడ్డూ ప్రసాదం రూ.50కే అందుబాటులో ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు శని, ఆదివారాల్లో మాత్రమే లడ్డూల విక్రయాలు జరిగేవి. ఇక నుంచి ప్రతిరోజూ భక్తులకు లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంటుంది. ఇక మరోవైపు తిరుమల శ్రీవారి భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూ రుచి, వాసన, నాణ్యత పెరగనుంది. తిరుమల శ్రీవారి భక్తులకు అందించే లడ్డూ ప్రసాదంలో నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు టీటీడీ చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. లడ్డూ ప్రసాదాల నాణ్యతపై భక్తుల నుంచి వస్తున్న విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఈ మేరకు శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు కర్ణాటక ప్రభుత్వ నందిని నెయ్యి వినియోగాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇటీవల తిరుమలలో భక్తులకు నిత్యం మూడున్నర లక్షల లడ్డూలను ప్రసాదంగా అందజేస్తున్న టీటీడీ తాజాగా లడ్డూ ప్రసాదం నాణ్యతను పరిశీలించి ప్రమాణాలు పెంచాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.

## యాక్సిడెంట్స్ తగ్గించడానికి కొత్త రూల్స్ తెస్తున్నాం



**హైదరాబాద్, :** ఆదివారం తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర రవాణా చట్టానికి అనుబంధంగా మరిన్ని సంస్కరణలు తీసుకురాబోతున్నామని తెలిపారు. 1988 కేంద్ర వాహన చట్టానికి. సుప్రీం కోర్టు సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రత్యేక నిబంధనలు అమల్లోకి రాబోతున్నామని తెలిపారు పొన్నం ప్రభాకర్. ఉద్యోగులలో అసహనం తొలగించడానికి పెండింగ్ సమస్యలు, ప్రమోషన్స్ చేపడతామని తెలిపారు. చట్టాన్ని కఠినం చేస్తూనే.. రవాణా శాఖ ఆదాయాన్ని మరింత పెంచుతామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 6,916 లైసెన్సులు రద్దు చేశామని తెలిపారు పొన్నం. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం తీసుకువస్తున్నామని తెలిపారు. రోడ్ సేఫ్టీ సరి చేస్తూ.. నిబంధనలను కఠినం చేయడానికి ట్రాన్స్ పోర్ట్ విజిలెన్స్ స్ట్రిక్ట్ గా పనిచేస్తుందన్నారు.ు

## ఏపీలో రైతులకు చంద్రబాబు భారీ శుభవార్త.. వారికి రూ.లక్ష

**అమరావతి,:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు, విభజిత ఏపీకి రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు నారా చంద్రబాబునాయుడు. గతంలో ఆయన కేవలం అభివృద్ధికే పెద్దపీట వేసేవారు. అయితే ప్రస్తుతం మాత్రం అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తున్నారు. రెండింటినీ సమాంతరంగా అమలు చేస్తానని ప్రకటించారు. దీనికి తగినట్లుగా జూన్ నాలుగోతేదీన కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వస్తున్నారు.

### అప్పటి నిబంధనే అమలు

ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం రైతులకు రూపాయి ఖర్చులేకుండా వంద శాతం రాయితీని ఇస్తోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ సూక్ష్మ సాగునీటి పథకానికి పెద్దపీట వేస్తుంది. ఈసారికూడా ఆ దిశగానే పయనిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరాంతానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ సాగుకు 67,500 హెక్టార్ల లక్ష్యాన్ని నిర్ధేశించింది. 2015-16లో అప్పటి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పాత నిబంధనలనే అమలు చేయనున్నారు. అవే రాయితీలను కొనసాగించనున్నారు. రైతులు తమ పేర్లను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

### 79,105 హెక్టార్లలో పరికరాలు కావాలని కోరిన రైతులు

అనంతపురం జిల్లాలో 37,500 హెక్టార్లు, శ్రీసత్యసాయి జిల్లాలో 30వేల హెక్టార్లలో సూక్ష్మ సాగునీటి సేద్యాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు అవసరమైన పరికరాలను అప్పగించే బాధ్యతను 26 కంపెనీలకు అప్పజెప్పారు. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో రైతులు తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారు. 79,105 హెక్టార్లలో పంట సాగుచేసేందుకు పరికరాలు కావాలని రైతులు కోరుతున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఐదెకరాల వరకు రూ.లక్ష రాయితీ, ఐదు నుంచి 10 ఎకరాల వరకు 90 శాతం రాయితీ, పది ఎకరాల పైబడినవారికి 50 శాతం రాయితీపై రూ.2 లక్షల చొప్పున ఇస్తారు. సేద్యానికి సంబంధించిన పరికరాలకు సంబంధించి ఐదెకరాల్లోపు 55 శాతం, 12.50 ఎకరాల్లోపు 45 శాతం రాయితీని ప్రభుత్వం అన్నదాతలకు అందజేస్తోంది. త్వరలోనే పరికరాలను అందించనున్నారు.ు

## పీవోకే ప్రజలారా.. భారత్‌లో చేరండి..! రాజ్‌నాథ్ సింగ్



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రామ్‌బన్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన భాజపా ప్రచారంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేవాసులు భారత్‌లో కలిసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ మాదిరి తాము వారిని విదేశీయుల్లా కాకుండా సొంత మనుషుల్లా పరిగణిస్తున్నామని తెలిపారు. "జమ్మూకశ్మీర్‌లో భాజపాకు మద్దతు ఇస్తే.. స్థానికంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం. మాకు పాకిస్థాన్‌తో కలిసి ఉండటం ఇష్టం లేదు.. భారత్‌కు వెళ్తామని పీవోకేలోని ప్రజలూ చెప్పేంత అభివృద్ధి చేస్తాం. పీవోకేను పాక్ ఓ విదేశీ భూభాగంగా పరిగణిస్తోంది. దాయాది దేశంలోని అదనపు సొలిసిటర్ జనరల్ కూడా ఇదే విషయాన్ని ఇటీవల ఓ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అక్కడి ప్రజలను పాకిస్థాన్ విదేశీయులుగా చూస్తోంది. కానీ, భారత్ అలా కాదు. సొంత మనుషుల్లా భావిస్తోంది. మాతో వచ్చి చేరండి" అని రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్- నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తుపై కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. భాజపా ఉన్నంతవరకు జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ అసాధ్యమని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్ భద్రత పరిస్థితిలో మంచి మార్పు వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా.. జమ్మూకశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) పోలింగ్ నిర్వహించనున్నారు. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.